ప్రజాశక్తి

మంగళవారం 6 జూన్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

నిరసన తెలుపుతున్న విద్యార్థినులు, తల్లిదండ్రులను శాంతింపజేస్తున్న పోలీసులు

లైంగిక వేధింపులపై

విద్యార్థినుల నిరసన

'నవోదయ' ప్రిన్సిపాల్ అరెస్టుకు డిమాండ్

కళాశాల నుండి బయటకు వచ్చేసిన విద్యార్థినులు

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్

అజిత్ సింగ్ నగర్ సమీపంలోని అంబాపురంలో నవోదయ పారా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆరోపిస్తూ సోమవారం విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. కళాశాల వద్ద ధర్నాకు దిగారు. వీడియో కాల్ చేసి మాట్లాడాలని ప్రిన్సిపాల్ తమను బెదిరిస్తున్నారని ఆరోపించారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలని కూలినాలి చేసుకుని తినీ తినక పిల్లలను చదివించుకుంటున్నామని, పాఠాలు చెప్పి పిల్లల్ని ప్రయోజకులను చేయాల్సిన ఉపాధ్యాయులే విద్యార్థులపై లైంగిక వేధింపులకు పాల్పడుతుంటే నేటి సమాజంలో ఆడపిల్లలకి ఎక్కడ భద్రత ఉంటుందని విద్యార్థినుల తల్లిదండ్రులు బోరున రోధిస్తున్నారు. అంతేగాక కళాశాలలో చదువుతున్న సుమారు 40 మంది విద్యార్థినులు కళాశాల నుండి బయటకు వచ్చేశారు. దీంతో కొత్తపేట సిఐ సుబ్రహ్మణ్యం తన సిబ్బందితో రంగ ప్రవేశం చేసి విద్యార్థినులను, వారి తల్లిదండ్రులను శాంతింపజేశారు. ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. పిఒడబ్ల్యు, పిడిఎస్‌యు సంఘాల నేతలు విద్యార్థినులకు అండగా నిలబడి ఆందోళనలో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థినుల ఆందోళనకు ఐద్వా ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి మద్దతు తెలిపారు. ప్రిన్సిపాల్‌పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పొదుపు సంఘాల లెక్కలకు

లోకోస్ యాప్

- త్వరలో పూర్తిస్థాయిలో యాప్ వినియోగం
- ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకత
- పైలెట్ ప్రాజెక్ట్‌గా కొన్ని గ్రామాల్లో అమలు
- మహిళా సంఘాలకు శిక్షణ

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

మహిళా పొదుపు సంఘాల్లో అక్రమాలను నివారించేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టింది. ఇకపై పొదుపు సంఘాల్లో లెక్కలు పక్కాగా ఉండేలా నిర్దిష్ట కార్యాచరణ రూపొందించి అమలుకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల సంఘంలోని మహిళలు పొందే రుణాలు, వారు చెల్లిస్తున్న వడ్డీ, సంఘాల కార్యకలాపాలు, పొదుపు వివరాల్లో పారదర్శకత చోటుచేసుకోనుంది. గతంలో పొదుపు సంఘాల నిర్వహణను పర్యవేక్షకులు వేర్వేరు యాప్ల ద్వారా చేపట్టారు. ఆ యాప్‌లలో ఆన్‌లైన్‌లో నమోదు చేయడం వల్ల బుక్‌కీపర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించేవారు. వీరి అక్రమాలకు చెక్ పెట్టేందుకు ఆర్థికాభివద్ధి, ప్రభుత్వ పథకాలపై అవగాహన, వ్యాపార లావాదేవీలు, లాభాలు తదితర సమాచార వివరాలు పక్కాగా ఉండేలా పేదరిక నిర్మూలన సంస్థ కొత్తగా 'లో కోస్' యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. దేశవ్యాప్తంగా పొదుపు సంఘాల వివరాలు యాప్‌లో పొందుపర్చనున్నారు. ప్రస్తుతం జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ విభాగం ద్వారా మహిళలకు సంబంధించి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భవిష్యత్తులో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఉండేందుకు కొత్త యాప్ తీసుకొచ్చారు. ప్రస్తుతం లోకోస్ యాప్లో నమోదు ప్రక్రియ అంశాలపై శిక్షణ శిబిరాలు నిర్వహించారు. క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించేంచుకు డిఆర్‌డిఎ, సిబిఒ ఆడిటర్లు డిసిఎంలతోపాటు సంస్థాగత వ్యవహారాల బాధ్యులకు శిక్షణ ఇచ్చారు. వీరు పొదుపు సంఘాలకు మండలాల వారీగా శిక్షణ తరగతులు నిర్వహించి, యాప్‌లో వారి వివరాలు నమోదు చేస్తున్నారు. ప్రస్తుతం కొన్ని మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా ఈయాప్ అమలుకు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు పొదుపుకు సంబంధించి వేర్వేరు యాప్‌లలో నమోదు చేసే వారు. సంఘాల పనితీరు, ఆర్థిక లావాదేవీలు తదితర వివరాల నమోదుకు ఒక్కో యాప్‌ను వినియోగించేవారు. దీనివల్ల పలు సందర్భాల్లో తప్పులు జరిగేందుకు అవకాశం ఉంది. సమాచార సేకరణ ఇబ్బందిగా ఉండేది. ఇకపై ఈ

సమస్యకు చెక్ పడనుంది. అలాగే పొదుపు సంఘాల సమావేశాలు నిర్వహించకుండానే నిర్వహించినట్లు బుక్‌లో నమోదు చేసి ఆన్‌లైన్ యాప్ లో నమోదు చేసేవారు. ఇకపై ఇటువంటి ఆటలు చెల్లుబాటు కావు. తప్పనిసరిగా సమావేశానికి వచ్చిన వారి వివరాలు, ఎంతమంది వచ్చారో, ఏ సమయంలో జరిగింది తదితర అంశాలు అక్కడికక్కడే లోకోస్ యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. పొదుపు సంఘాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్థిక రుణాలపై పారదర్శకత ఉండేలా యాప్ ఉంటుంది. కష్ణాజిల్లాలో 31,289 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. ఇందులో 3.28 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. ఈ సభ్యులు తీసుకుంటున్న రుణాలు చెల్లిస్తున్న వాయిదాలకు (కిస్తీలకు) సంబంధించి వివరాలను యాప్లో నమోదు చేయనున్నారు. ఒక్కో పొదుపు సంఘం పర్యవేక్షణకు ఒక్కో విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ చూస్తారు. వీరు కూడా పొదుపు సంఘాల సభ్యులే కావడంతో పారదర్శకత లోపిస్తోందని భావించి పక్క వివరాలు తెలియజేసేలా లోకోస్ బి యాప్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నారు.

ఒకేచోట సమగ్ర సమాచారం

డిఆర్‌డిఎ పీడీ పిఎస్ఆర్ ప్రసాద్

లోకోస్ యాప్ వల్ల పొదుపు సంఘాల సమగ్ర సమాచారం ఒకే చోట లభిస్తుంది. ప్రస్తుతం కొన్ని సంఘాల్లో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నాం. త్వరలో పొదుపు సంఘాల సమాచారాన్ని అందులో నమోదు చేస్తాం. దీంతో ఎటువంటి అవకతవకలకు తావుండదు. ప్రతి సభ్యురాలు వివరాలు తెలుసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఈ బియాప్ వల్ల పొదుపు సంఘాల సభ్యుల చేరికలు, తొలగింపులను సైతం ఇక నుంచి గ్రామ స్థాయిలోనే చేసుకోవచ్చు.

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

కలెక్టర్ డిల్లీరావు, ఎంఎల్ఎ విష్ణు

మొక్కలు నాటుతున్న ఎంఎల్ఎ విష్ణు, కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : సమాజంలో ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కోసం తమ వంతు బాధ్యతలు నిర్వర్తించాలని, డయేరియా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు, ప్లానిక్ బోర్డు వైస్ చైర్మన్, శాసనసభ్యులు మల్లాదివిష్ణువర్ధన్ అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ సందర్భంగా సోమవారం అజిత్ సింగ్‌నగర్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ డిల్లీరావు, శాసనసభ్యులు మల్లాదివిష్ణువర్ధన్ సందర్శించారు. ప్రాంగణంలో మొక్కలను నాటి, పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం పర్యావరణాన్ని, మనచుట్టూ ఉన్న పరిసరాలను పరిరక్షిస్తానని మొక్కలు నాటడం ద్వారా ప్రకృతిని, పర్యావరణాన్ని పరిరక్షిస్తానని అంగన్వాడి, ఆశా కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ గాలి, ఆకాశం, భూమి, నీరు, నిప్పు ఈ ఐదింటిని పరిరక్షించడం వల్లనే భూమిపై మానవులు వ్యాధి రహిత జీవితం గడిపేందుకు సాధ్యమవుతుందన్నారు. నగరంలో పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే విధంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈదిశగా సమాజంలో ప్రతి ఒక్కరు మొక్కలు పెంచడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటి వనరులను కలుషితం కాకుండా కాపాడుకోవడం వంటి అంశాలను ప్రతి ఇంటికి చేరవేసే బాధ్యతను అంగన్వాడి, ఆశా కార్యకర్తలు తీసుకోవాలన్నారు. ఇటీవల కాలంలో విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగం కారణంగానే మనుషులు వ్యాధులకు గురవుతున్నారనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని కోరారు. ముఖ్యంగా నీటి వనరులు కలుషితమౌతున్న నేపథ్యంలో సంక్రమించే వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కలిగించాలన్నారు. సింగ్‌నగర్ పరిసర ప్రాంతాలలో మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా జీవిస్తున్నారన్నారు. వీరిలో చాలా మందికి పర్యావరణ పరిరక్షణపట్ల అవగాహన తక్కువగా ఉంటుందని, అటువంటి వారికి పర్యావరణ పరిరక్షణ ద్వారా లభించే లాభాలను వివరించేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ప్రకృతి పరిరక్షణలో సామాన్య ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరం అన్నారు. ఎవరికి వారు తమకు ఎందుకులే అని నిర్లక్ష్యం వహిస్తే అంతిమంగా

(మిగతా 6లో)

రైల్వేస్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న సిపిఎం శ్రేణులు

రైల్వే ప్రైవేటీకరణ విధానాలే

ప్రమాదాలకు కారణం

సిపిఎం రాష్ట్ర నేత బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : రైల్వే ప్రైవేటీకరణ, ఖాళీ పోస్టులు భర్తీ చేయకపోవడం, రక్షణను గాలికి వదిలిన ఫలితంగానే ఒడిషాలో ఘోరకలి సంభవించిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పేర్కొన్నారున. రైల్వే రక్షణ నిధికి కోత పెట్టడమే ప్రమాదానికి కారణంగా ఉందన్నారు. కవచ్ రైల్వే రక్షణ కవచం లేకపోవడమే కూడా ఈ దుర్ఘటనకు కారణమన్నారు. ఒడిషా రైల్వే

(మిగతా 6లో)

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-విజయవాడ: అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణా దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 'పర్యావరణహిత జీవనశైలి' అనే అంశంపై అవగాహనా ర్యాలీ సోమవారం నిర్వహించారు. స్థానిక ఏలూరు లాకులు కూడలి నుంచి ప్రారంభమైన ర్యాలీని ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే, కమిషనర్ మాట్లాడుతూ... ఏలూరు, బందరు కాలువలో చెత్తాచెదారం వేయడం ద్వారా నీరు కలుషితంగా మారి ప్రజలు అనారోగ్యాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత 15 రోజుల నుండి 1200 మంది పైగా నగరపాలక సంస్థ సిబ్బందితో ఏలూరు, బందరు కాలవలో ఉన్న చెత్తాచెదారంతోపాటు ప్లాస్టిక్ వ్యర్ధాలను తొలగించే కార్యక్రమం నిర్వహించి, ఐదువేల టన్నుల పైగా చెత్తను తొలగించడం జరిగిందన్నారు. నగర ప్రజలు ప్లాస్టిక్ నివారణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. పి.రత్నావళి, జోనల్ కమిషనర్-2 యు.సజన తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వన్‌టౌన్: పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అప్‌కాస్ట్ మెబర్ సెక్రటరీ వై. అపర్ణ పిలుపునిచ్చారు. భవానీపురంలోని ఆప్‌కాస్ట్ రీజనల్ సైన్సు సెంటర్ నందు సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు ఆప్ కాస్ట్ మరియు సైన్ సిటీ ఆంధ్ర ప్రదేశ్ ఫారెస్ట్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఎన్టీఆర్ జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అప్‌కాస్ట్ మెంబర్ సెక్రటరీ డాక్టర్ వై. అపర్ణ, సైన్ సిటీ సీఈవో జయరాం రెడ్డి పాల్గొన్నారు. తొలుత ప్లకార్డ్స్ చేతబట్టి మొక్కలను నాటుదాం, ప్రాణాలను కాపాడుకుందాం, ప్లాస్టిక్‌ను నివారిద్దాం - ప్రాణాలను కాపాడుకుందాం నినాదాలతో ర్యాలీని నిర్వహించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థులకు పోస్టర్ ప్రజెంటేషన్ ద్వారా డ్రాయింగ్ పోటీలు నిర్వహించి, విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి ఎం.హుస్సేన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ దిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విష్ణు

భవానీపురం సైన్ సెంటర్‌లో...

ప్రజాశక్తి-మైలవరం: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని సోమవారం స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రకృతి క్లబ్ జాతీయ సేవా విభాగం ఎన్.సి.సి వారు సంయుక్తంగా కళాశాలను పర్యావరణ పరిరక్షణ ప్లాస్టిక్ రహిత ప్రాంగణంగా ఉంచటానికి విద్యార్థులచే ప్లకార్డులను ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అప్పారావు మాట్లాడుతూ మట్టి, సిరామిక్ పాత్రలనే వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి క్లబ్ ప్రతినిధులు సహీదా నీలోఫర్, డాక్టర్ భాగ్యలక్ష్మి, జాతీయ సేవాపథకం అధికారి శివ హరిప్రసాద్, ఎన్.సి.సి ఇన్‌చార్జ్ ఆర్.పవిత్ర పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు సన్మానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: నియోజకవర్గం నుండి హజ్ యాత్రకు వెళు తున్న ముస్లిం సోదరులకు సోమవారం ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణం తొర్రగుంటపాలెం మదీనా మసీదు నందు వైఎస్ఆర్సిపి పట్టణ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు, మదీనా మసీదు ముతువల్లి షేక్ మొహిద్దిన్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా పవిత్ర హజ్ యాత్రకు వెళుతున్న 13మంది ముస్లిం సోదరులను కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పార్టీ పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, ఫిరోజ్ ఖాన్ తదితర నాయకులు ఘనంగా సన్మానించారు. వారు మక్కాయాత్రను దిగ్విజయంగా ముగించుకొని క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు.

మూడు మట్టి ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి-తిరువూరు: చెరువు మట్టిని అక్రమంగా తోలుతున్న ట్రాక్టర్లను అదుపులోకి తీసుకుని సీజ్ చేసినట్లు తహశీల్దార్ సురేష్‌బాబు తెలిపారు. తిరువూరు రాజుపేట లోని కునుకుల చెరువులో మట్టిని తోలుతు న్నారని వచ్చిన సమాచారం మేరకు సిబ్బంది వెళ్లి మూడు ట్రాక్టర్లను తహశీల్దార్ కార్యాలయానికి తరలించినట్లు చెప్పారు. ట్రాక్టర్లను సీజ్ చేసి సంబంధి త యజమానిపై కేసు నమోదు చేసి నట్ల తహశీల్దార్ చెప్పారు.

క్రషర్‌లో బ్లాస్టింగ్ ఆపాలని వినతి

ప్రజాశక్తి-గంపలగూడెం: మండలంలోని వినగడప రెవెన్యూ పరిధిలో గల శ్రీ లక్ష్మీ స్టోన్ క్రషర్ (మైనింగ్)లో బాంబ్ బ్లాస్టింగ్ చేయడంతో చుట్టుపక్క గ్రామాల్లో నివాస గహాలు నిలువునా దెబ్బతింటున్నాయని సిపిఎం నాయకులు తెలిపారు. ఈ మేరకు సోమవారం స్పందనలో అర్జీ అందజేశారు. గ్రామాల్లో లక్షలాది రూపాయలతో కట్టుకున్న గృహాలు దెబ్బతింటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గువ్వల సీతారామిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కళ్యాణ్, నాయకులు జానపాటి వెంకటేశ్వరరావు, మల్లవరపు కుటుంబరావు, బండి వీరబాబు, మద్దిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఎస్ఇబి అడిషనల్ ఎస్‌పిగా రామకృష్ణప్రసాద్

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (ఎస్ఇబి) అడిషనల్ ఎస్పిగా కెవి రామకృష్ణప్రసాద్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. శ్రీ సత్య సాయి జిల్లా ఆడిషనల్ ఎస్పి (అడ్మిన్)గా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణప్రసాద్ రాష్ట్రంలో అడిషనల్ ఎస్పిల సాధారణ బదిలీలలో భాగంగా ఎన్‌టిఆర్ జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో డిస్ట్రిక్ట్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్‌గా బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో సోమవారం నగర పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటాని మర్యాదపూర్వకంగా కలిశారు.

నేరాలపై ప్రజలకు అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ: సమాజంలో జరుగుతున్న నేరాలు, జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చేరువ వాహనం ద్వారా సోమవారం అవగాహన కార్యక్రమం జరిగింది. నందిగామ పోలీస్ స్టేషన్ పరిధిలోని చందర్లపాడు బస్ స్టాప్ సెంటర్ , ఉమా కాలనీ పెద్ద బజార్ ఏరియాలో గల ప్రజలకు దిశ యాప్ వలన కలిగే ఉపయోగాలు గురించి, సైబర్ నేరాలపై తీసుకునే జాగ్రత్తలపై చేరువ వాహనం ద్వారా అవగాహన కల్పించారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి : సిఐటియు

మున్సిపల్ కార్మికులతో మాట్లాడుతున్న సత్యబాబు

ప్రజాశక్తి-వన్‌టౌన్: విఎంసిలో ఏళ్ళ తరబడి పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సిఐటియు పశ్చిమ సిటీ నగర ఉపాధ్యక్షులు బోయి సత్యబాబు తెలిపారు. మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 8వ తేదీన బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం సర్కిల్ ఆఫీస్ వద్ద కార్మికుల గేట్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పశ్చిమ నగర ఉపాధ్యక్షులు బి. సత్యబాబు పాల్గొని, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ మున్సిపల్ కార్మికులకు పర్మినెంట్ చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు చేయాలని కోరారు. మండు వేసవిలో కార్మికులకు వారాంతపు సెలవులు ఇవ్వకుండా వడగాల్పులలో పనులు చేయించి కార్మికులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ జీతాలు చెల్లించాలని కోరారు. కార్మికుల సంక్షేమ పథకాలు రద్దు చేయడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

స్పందనకు 59 ఫిర్యాదులు

ప్రజాశక్తి-విజయవాడ

ఎంతో ఆశతో ప్రజలు స్పందన కార్యక్రమానికి వస్తుంటారని, సత్వరమే అర్జీల పరిష్కారానికి ఆయా స్టేషన్ల ఎస్‌హెచ్‌ఒలు చర్యలు తీసుకోవాలని విజయవాడ రూరల్ డిసిపి అజిత వేజెండ్ల ఆదేశించారు. నగరపోలీసు కమిషనర్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. బాధితులు నుండి వివిధ సమస్యలు, వినతులు, విజ్ఞప్తులకు సంబంధించి 59 ఫిర్యాదులను స్వీకరించారు. అంతేగాక నడవలేని వికలాంగులు, వద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వార సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలకు సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

వృద్ధుడి ఇబ్బందులను తెలుసుకుంటున్న డిసిపి

షిల్లాంగ్ మున్సిపల్ కార్యాలయం సందర్శన

ప్రజాశక్తి-విజయవాడ: ఈశాన్య రాష్ట్రాల విజ్ఞాన యాత్ర లో భాగంగా ఐదోవ రోజు సోమవారం కార్పొరేటర్ల బృందం షిల్లాంగ్ మున్సిపల్ కార్యాలయం, నిర్మాణంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ ద్వారా వచ్చు వ్యర్థపు నీటిని శుద్ధి చేయు ప్లాంట్‌ను పరిశీలించారు. అంతేగాక షాపింగ్ కాంప్లెక్స్, 2000 ఎకరాలలో అత్యధిక వైశాల్యం కలిగి ప్రవేట్ వారిచే స్థానికులు, యత్రికులను అందుబాటులో ఉన్న గోల్ఫ్ కోర్ట్ లను సందర్శించి స్థానిక అధికారుల వద్ద నుంచి సమాచారం అడిగి తెలుసుకున్నారు.ఈ పర్యటనలో షిల్లాంగ్ మున్సిపల్ బోర్డు సిఇఒ జాన్ లక్ష్యాంగ్ కార్పొరేటర్‌లను పరిచేయం చేసుకొని బందం సభ్యులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించారు. షిల్లాంగ్ నగరం అంతా కొండ ప్రాంతము ఆగుట వల్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ అందుబాటులో లేదని పబ్లిక్ టాయిలెట్స్ ద్వారా వచ్చు వ్యర్థపు నీటిని శుద్ధి చేయుటకు గాను నూతనంగా రూ. 2 కోట్ల వ్యయంతో జరుగుతున్న సూయేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ నిర్మాణం చేపట్టినట్లు, ఇక్కడ నుండి నీటిని శుద్ధి చేసి మిగిలిన వ్యర్థములను ఎరువుగా తయారు చేయుట జరుగుతుందని అక్కడి అధికారులు వివరించారు. అదే విధంగా వాణిజ్య సముదాయ ప్రాంతములో నూతనంగా ఒక వాణిజ్య సముదాయమును నూతనంగా రూ. 88 కోట్ల నిధులతో చేపట్టిన బహుళ అంతస్తు (7 అంతస్తూలు) మున్సిపల్ వాణిజ్య సముదాయ నిర్మాణం పనులను చూపించి సమగ్రంగా వివరించారు. సదరు కార్పొరేటర్ల బందంలో 29 మంది వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ, 8 గురు తెలుగుదేశం, 3 కో-ఆప్టేడ్ మెంబర్లతో పాటుగా స్టడీ టూర్ సమన్వయకర్తగా డా.రవి చంద్, వి.ఎ.ఎస్, అసిస్టెంట్ ఇంజనీర్ కె.యేసుపాదం పాల్గొన్నారు.

కౌలురైతుల పాదయాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-వీరులపాడు: భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలు రైతులకు కార్డులు ఇవ్వాలని ఈనెల 12వ తేదీన విజయవాడ నుండి మంగళగిరి వరకు జరుగు కౌలు రైతుల పాదయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ వీరులపాడు మండలం వీర్లపాడు, దొడ్డేవరపాడు, చౌటుపల్లి గ్రామాలలో కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చౌటపల్లిలో కౌలు రైతుల జనరల్ బాడీ సమావేశంలో కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ రాష్ట్రంలో 30 లక్షల కుటుంబాలకు పైగా ఉన్న కౌలు రైతులకు 2019 పంట సాగు దారుల చట్టం ప్రకారం గుర్తింపు కార్డు మంజూరుకు భూ యజమాని సంతకం తప్పనిసరి అనే నిబంధనలతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో చట్టంలో మార్పులు చేసి కౌలు రైతుకు సులభంగా గుర్తింపు కార్డు మంజూరు, భూ యజమాని సంతకం తొలగింపు సాధనే లక్ష్యంగా కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో జూన్ 5 నుండి 10వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రచార జాతాలు, సచివాలయాలు, తహశీల్దార్ కార్యాలయాల వద్ద వినతిపత్రాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం కౌలు రైతుల పాదయాత్ర గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం మండల చాట్ల రవి, గుడెల్లి పుల్లయ్య, పల్లెపోగు పుల్లయ్య, కోట వెంకట్రావు, పి శ్రీనివాసరావు, అబ్రహం, అద్దంకి ప్రభాకరు తదితరులు పాల్గొన్నారు.

సబ్‌జైల్ సూపరింటెండెంట్‌గా సీతారామరాజు

ప్రజాశక్తి- నందిగామ: నందిగామ సబ్ జైల్ సూపరింటెండెంట్‌గా చదల సీతారామరావు బాధ్యతలు సోమవారం స్వీకరించారు. విశాఖపట్నం సెంట్రల్ జైలు నుండి నందిగామ సబ్ జైలుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సూపర్డెంట్ చదల సీతారామారావు మాట్లాడుతూ ఖైదీలు ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహిస్తామని, ఖైదీలకు రుచికరమైన భోజనం మెనూ ప్రకారం అందజేస్తామని తెలిపారు.

స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా సంయుక్త కలెక్టర్ అపరాజిత సింగ్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక దష్టి సారించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో సంయుక్త కలెక్టర్ డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, ఆర్డిఓ ఐ కిషోర్ లతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి పలు ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ అర్జీదారుల సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులను పిలిపించి అర్జీల పరిష్కారంపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి పీఎస్ఆర్ ప్రసాద్, డ్వామా పిడి జివి సూర్యనారాయణ, జెడ్పీ సీఈవో జ్యోతిబసు, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, డిపిఓ నాగేశ్వర్ నాయక్, డీఎస్ఓ పార్వతి, ముడా విసి రాజేశ్వరి, సిపిఓ వై శ్రీలత, డిఎంహెచ్వో డాక్టర్ గీతా బాయి, డిఈఓ తేహెరా సుల్తానా తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే బ్యానర్లు వెంటనే తొలిగించాలి : టిడిపి

మచిలీపట్నంలో ప్రతిపక్ష పార్టీ నేతలను కించపరుస్తూ పేర్ని కిట్టు ఏర్పాటుచేసిన బ్యానర్లను తక్షణమే తొలగించాలని లేకపోతే బందరులో శాంతిభద్రతలు అదుపుతప్పే ప్రమాదం ఉందని తెలుగుదేశం పార్టీ నేతలు సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ బ్యానర్లు తొలిగించే వరకు టిడిపి పోరాటం ఆగదు అని స్పష్టం చేశారు. మచిలీపట్నంలో గత 10 రోజులుగా బ్యానర్ల వివాదం నలుగుతుంది దీనిపై ఇప్పటివరకు స్థానిక మునిసిపాలిటీ గాని పోలీసులు గాని ఎలాంటి చర్యలు తీసుకుపోకపోవడంతో ప్రజల్లో ఆగ్రహ ఆవేశాలు ఏర్పడే పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ ఫ్లెక్సీలు వివాదం పై దష్టి సారించి ఈ సమస్యలకు మూల కారణమైన బ్యానర్లను తొలగించి శాంతి భద్రతలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బాబా ప్రసాద్ పట్టణ పార్టీ అధ్యక్షులు ఇలియాస్ పాషా, పార్లమెంట్ తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి పిప్పళ్ల కాంతా రావు పాల్గొన్నారు.

అధికార పార్టీ మట్టి మాఫియా అక్రమాలు అడ్డుకోవాలలి : వర్ల కుమార్ రాజా

పామర్రు శాసన సభ్యులు కైలే కనుసన్నాల్లో ఊరుల్లోని ఊర చెరువుని ఊడేస్తున్నారని, అధికారులు వెంటనే స్పందించి మట్టి మాఫియా అక్రమాలు అడ్డుకోవాలని పామర్రు నియోజక వర్గ టిడిపి ఇంఛార్జి వర్ల కుమార్ రాజా జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం కుమార్ రాజా పాత్రికేయులతో మాట్లాడుతూ గ్రామ అవసరాలు, చెరువు కట్టల బలోపేతం కోసం చెరువు మట్టి తవ్వకాలకు ఇచ్చిన అనుమతుల్ని వక్రీకరించి అక్రమార్జన కోసం వాడుకోవడం దుర్మార్గం అన్నారు. పన్నులు చెల్లించటాలు లేవు, చలనాలు లేవు, కొలతలు లేవు ఆయనా అక్రమ మట్టి తవ్వకాలు మాత్రం యధేచ్ఛగా కొనసాగుతున్నాయన్నారు. ఇప్పటికైనా మట్టి మాఫియా అక్రమ తవ్వకాలను దష్టి సారించి శాంతిభద్రతలను పంచాయతీ ఆస్తులను ప్రకతి వనరులను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు పాల్గొన్నారు.

స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న జేసీ, ఇతర అధికారులు

ప్రజల భాగస్వామ్యంతోనే సామాజిక కార్యక్రమాల అభివృద్ధి

- జిల్లా నైపుణ్యాభివద్ధి సంస్థ అధికారి ఎస్ శ్రీనివాస్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల భాగస్వామ్యంతోనే సామాజిక కార్యక్రమాల అభివద్ధి సాధ్యపడుతుందని జిల్లా నైపుణ్యాభివద్ధి సంస్థ అధికారి ఎస్ శ్రీనివాస్ తెలిపారు. ఈ మధ్యనే నిర్వహించబడిన జి 20 దేశాల సమావేశాలను పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ జూన్ ఒకటి నుండి 15 వ తారీఖు వరకు జన్ బాగీరధ్ అనే కార్యక్రమం నిర్వహన లో బాగంగా సోమవారం జిల్లా సంయుక్త కలెక్టర్, డాక్టర్. అపరాజిత సింగ్ .జిల్లా రెవెన్యూ అధికారి ఎమ్. వెంకటేశ్వర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారి, ఐ.కిషోర్ చేతులు మీదగా స్పందన సమావేశ హాలులో పోస్టర్ విడుదల చేశారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం తో సామాజిక కార్యక్రమాల నిర్వహించాలనే కేంద్ర ప్రభుత్వం ఆకాంక్ష మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన. తెలిపారు.ఈ కార్యక్రమం లో భాగంగా సోమవారం ఏడు అసెంబ్లీ నియోజకవర్గం లలో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ లలో మరియు స్కిల్ కళాశాలల్లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.

జనసేన పార్టీ కార్యాలయం పరిశీలిన

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఫ్లెక్సీ తగలబెట్టిన విషయంపై కోడూరు ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్ పోలీస్ సిబ్బందితో కలిసి పార్టీ కార్యాలయాన్ని పరిశీలించారు. కార్యాలయం పక్కన షామియానా షాపును, పలు రహదారులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి ,అన్ని వైపుల ఉన్న సిసి ఫుటేజ్ ను సేకరించాలని పోలీసులను ఆదేశించారు. ఖచ్చితంగా నిందితులు పట్టుకుని శిక్షిస్తామని ఎస్సై తెలిపారు. కోడూరు మండల జనసేన పార్టీ కార్యాలయం వద్ద పార్టీ ఫ్లెక్సీ తగలబెట్టిన విషయంపై ఉమ్మడి కష్ణా జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు పరిశీలించారు. వీరి వెంట మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి కార్యదర్శి లంకె యుగంధర్ రావు ఉన్నారు.

చెరువు భూమిలో ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు ఆధీనంలో సూరంపల్లిలో ఉన్న 98 సెంట్ల భూమిలో నిర్మాణాలను సోమవారం అధికారులు కూల్చివేసారు. పొలం చుట్టూ ఉన్న కంచె, లోపల ఉన్న షెడ్లను దగ్గరుండి రెవెన్యూ, పోలీసు అధికారులు జేసీబీతో కూల్చి వేశారు. ఆర్ యస్ నెంబర్ 308/1లో కట్టిన కట్టడాలను తొలగింపు చేస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఇది చెరువు భూమిగా ఉన్నట్లు చెప్పారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : సమగ్ర శిక్ష పరిధిలో పనిచేస్తున్న ఆర్ట్ ,క్రాఫ్ట్, పి.ఈ.టి, ఇన్స్ట్రక్టర్ల సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఆర్ట్ ,క్రాఫ్ట్, పి.ఈ.టి, ఇన్స్ట్రక్టర్ల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో- ఆర్డినేటర్, ఏ.శేఖర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర అద్యక్షులు సి హెచ్ ఎన్ దేవేంద్ర రావు మాట్లాడుతూ విద్యాహక్కు చట్టంలో భాగంగా కష్ణాజిల్లాలో ఆర్ట్, క్రాఫ్ట్, పి.ఈ.టి, టీచర్లు, కాంట్రాక్ట్ విధానంలో 2012 నుండి సమగ్ర శిక్ష ద్వారా వివిధ ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్ పాఠశాలలో వత్తి విద్యా బోధకులుగా పని చేస్తున్నామని జి.వో.నెం.73, ప్రకారం గత నెల 16 ఇచ్చిన అన్ని అంశాలను తక్షణమే అమలు చేయాలన్నారు. ' జగనన్న విద్యాకానుకల కిట్ల పంపిణీలో కేవలం పర్యవేక్షణ రిపోర్టింగ్ కే పరిమితం చేయాలి కాని పి.టి.ఐ.ల చేత మూటలు మోయించుట. బరువైన పనులు చేయించడం వల్ల మండుటెండలో ఉద్యోగులు సొమ్మసిల్లి పడిపోతున్నరన్నారు. జె.వి.కె పంపిణీలో పనిచేసే వారికి ఇచ్చే రెమ్యూనరేషన్ రూ. 100 తక్కువగా వున్నాయని, దానిని పెంచి ఉద్యోగుల (పి.టి.ఐ) ఖాతాలకే జమచేయాలన్నారు. అలాగే ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, అవసరం అయిన వారికి రిక్వెస్ట్, మ్యూచువల్, స్టాజ్ బదిలీలను జరపాలని విజ్ఞప్తి చేశారు . వినతి పత్రం ఇచ్చిన వారిలో జిల్లా నాయకులు సుజాత . విజయ్, శ్రీదేవి ,గీత, గోపాల్ తదితరులు ఉన్నారు.

ఉద్యోగుల బదిలీలపై విచారణ చేయాలి

ప్రభుత్వ మార్గదర్శిగాలకు వ్యతిరేకంగా నిర్వహించిన జిల్లా పరిషత్ ఉద్యోగుల బదిలీలపై విచారణ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ కష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాధిత సింగ్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కష్ణాజిల్లా అధ్యక్షులు ఉల్లి కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల కోరిక మేరకు బదిలీల ప్రక్రియకు సంబంధించి గత నెలలో జీవో విడుదల చేసిందని ఈ జీవోలో కొన్ని మార్గదర్శకాలు పొందుపరిచిందన్నారు వీటిలో ఒకే చోట రెండు సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసిన ఉద్యోగులు రిక్వెస్ట్ పెట్టుకున్న వాళ్ళు,అలాగే ఐదు సంవత్సరాలు సర్వీస్ ఒకేచోట పూర్తి చేసిన వాళ్లని బదిలీ చేయాలని ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ కష్ణా జిల్లా పరిషత్తు లో మాత్రం అందుకు విరుద్ధంగా బదిలీల ప్రక్రియ నిర్వహించారన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కష్ణా జిల్లాలోని బదిలీకి అర్హత లేకపోయినా సుమారు 40 నుండి 50 మందిని ఇష్టానుసారంగా బదిలీ చేసి ప్రభుత్వ మార్గదర్శకాలను తుంగలో తొక్కారన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకూరి శ్రీనివాసరావు, నాయకులు హేమ ప్రకాష్, పలువురు నాయకులు జిల్లా పరిషత్ ఉద్యోగులు ఉన్నారు.

వ్యాధుల నుండి చిన్నారులను కాపాడుకోవాలి

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలోని యలమర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరముల లోపు చిన్నారులను ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు పట్టించాలని తద్వారా చిన్న బిడ్డలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని పీహెచ్ సి వైద్యులు డాక్టర్ కే. శ్రీనివాసరావు సోమవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన ఇంటెన్సీ డయోరా కంట్రోల్ ఫార్ట్ నైట్ ప్రోగ్రాం ఈనెల 5వ తేదీ నుండి 14 రోజులు పాటు పీహెచ్ సి పరిధిలో జరుగుతుందని ఆయన అన్నారు. చిన్నారులకు డయోర లాంటి వ్యాధులు సోకకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఆశ వర్కర్ లు అంగన్ వాడి కేంద్రాల ద్వారా పంపిణీ చేయునున్నట్లు తెలిపారు.

టిడిపి నాయకుడు వెంకట రెడ్డయ్య మృతి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని కనకవల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మరీదు వెంకట రెడ్డయ్య సోమవారం మృతిచెందారు. తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గం ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా,మండల పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరామ్, రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి , వీరంకి పరుశురాం , వల్లూరు రాంబాబు , కొల్లి శ్రీనివాస రెడ్డి, కొల్లూరు బాబ్జి, గ్రామస్థాయి నాయకులు రెడ్డయ్య మతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి అంత్యక్రియలో పాల్గొన్నారు.

మొక్కలు నాటిన విద్యార్థులు

ప్రజాశక్తి-పెదపారుపూడి : అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులు వివిధ రకాల మొక్కలను నాటినట్లు గ్రంథాలయ పాలకురాలు ఎంవీఎస్ లక్ష్మి సోమవారం తెలిపారు. ఈ విషయమై లక్ష్మి మాట్లాడుతూ మొక్కలు నాటిన విద్యార్థులే వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ కానిస్టేబుల్ ఆత్మహత్య

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్గా పనిచేస్తున్న పామర్తి వెంకట నాగరాజు సోమవారం ఉదయం తన స్వగ్రామమైన పెనుమెల్ల గ్రామంలో ఆత్మహత్య చేసుకుని మతిచెందారు. నాగరాజు కు భార్య ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్లో గత రెండేళ్లుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆయన మతి పట్ల తోటి ఉద్యోగస్తులు దిగ్భ్రంధికి గురయ్యారు. సోమవారం సాయంత్రం ఆయన స్వగ్రామం లో అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలకు గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఆత్మహత్యపై వివరాలు తెలియాల్సి ఉంది.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం మెట్లపల్లి గ్రామం పంట పొలాల్లో సుమారు 65 నుండి 70 సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని ఒక మగ వ్యక్తి చనిపోయి ఉన్నాడని ఆత్కూరు పోలీసులు తెలిపారు. సదరు మృతుడు చూడడానికి యచకుడిలా కనిపిస్తున్నాడని, ఆ వ్యక్తి వివరాలు ఎవరికైనా తెలిసినచో 9491152837, 9491491311 నెంబర్లను సంప్రదించాలని పోలీసులు కోరారు.

ఎటిఎంలో చోరీలకు పాల్పడే దొంగ అరెస్టు

ప్రజాశక్తి-చల్లపల్లి : ఏటీఎం సెంటర్ల వద్ద నకిలీ ఏటీఎం కార్డుతో తచ్చాడుతూ వద్దులు, అమాయకులకు సహకరిస్తు న్నట్లు నటించి మోసాలకు పాల్పడే దొంగను సీసీఎస్ పోలీసులు, చల్లపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అవనిగడ్డ డిఎస్పి పి మురళీధర్, సిసిఎస్ డిఎస్పి మురళీకష్ణ అందించిన వివరాల ప్రకారం అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం గ్రామానికి చెందిన పళ్ళా సురేంద్రకుమార్ ఏటీఎం కార్డులు మార్చేసి వారి ఖాతాల్లో సొమ్ము కాజేస్తూ ఉంటాడు అన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు జిల్లాలో ఐదు పోలీసు స్టేషన్లలో కేసులు ఉన్నట్లు వివరించారు . దీంతో సీసీఎస్ పోలీసులు, చల్లపల్లి పోలీసులు రంగంలోకి దిగి ముద్దాయిని అరెస్ట్ చేశారు..ముద్దాయి ఆచూకీ గుర్తించి చాకచక్యంగా అరెస్ట్ చేసిన చల్లపల్లి ఎస్ఐ చినబాబుకు, సీసీఎస్ పోలీసులకు జిల్లా ఎస్పీ ప్రకటించిన రివార్డులు అందచేసి, అభినందించారు. ఈ సమావేశంలో చల్లపల్లిసే బి బి రవికుమార్ పిఎస్ రైటర్ తిరుమలరావు సిబ్బందిపాల్గొన్నారు

గృహ నిర్మాణాలను త్వరగా చేపట్టాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న గహ నిర్మాణం పరితగతిన చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిఆర్డిఏ పిడి ప్రసాద్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రసాద్ మాట్లాడుతూ లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా హౌసింగ్ నిర్మాణం జరిగేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దాదాపు శ్రీనివాస్, తాసిల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తానా, ఏరియా కోఆర్డినేటర్ సుందరరావు, ఏపిఎం సాంబమూర్తి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

7లోగా వైఎస్ఆర్ బీమా నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : కుటుంబాన్ని పోషించే వ్యక్తి సహజంగా లేదా ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి అందించే వైఎస్సార్ భీమా పథకం నమోదు ప్రక్రియ ఈనెల 7తో ముగుస్తుందని ఎంపీడీవో శేషగిరిరావు తెలిపారు. మే 29వ తేది నుండి రెన్యువల్ / ఎన్ రోల్డ్ ప్రక్రియ సచివాల యాల్లో వాలంటీర్లు వివరాలను నమోదు చేస్తున్నారన్నారు. ఈ నెల 7 తేది లోగా 18 సం నిండిన వారందరూ వై.ఎస్.ఆర్ భీమాలో నమోదు చేసుకోవాలన్నారు. ఈ బీమా కింద 18-50 ఏళ్ల మధ్యలో కుటుంబాన్ని పోషించే పెద్ద సహజంగా మరణిస్తే వారికి రూ.లక్ష పరిహారంగా అందజేస్తారు. అలాగే 18-70 ఏళు లోపు ఉన్నవారు ప్రమాదవశాత్తు మరణించడం లేదా శాశ్వత వైకల్యం కలిగినా ఆ కుటుంబానికి రూ.5 లక్షలు పరిహారం చెల్లిస్తారు. మీ వాలంటిర్ లేదా గ్రామ సచివాలయంలో సంప్రదించాలని కోరారు.

ఫలితాల సాధనలో అగ్రగామి 'శ్రీ విద్యా సంస్థలు'

చైర్మన్ మల్లిఖార్జునరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రసాద్

మల్లిఖార్జునరావు

ప్రసాద్

ప్రజాశక్తి-నందిగామ: విద్యా రంగంలో అద్భుతమైన ఫలితాలు సాధించటంలో శ్రీ విద్యా సంస్థలు అగ్రగామిలో ఉందని శ్రీ విద్యా పాఠశాల చైర్మన్ కందుల మల్లిఖార్జునరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎంవిఆర్ఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. విశిష్ట ఫలితాలు వచ్చేందుకు శ్రీ విద్యా ఇనిస్టిట్యూషన్స్ శక్తి వంచన లేకుండా పని చేస్తుందని తెలిపారు. విద్యా రంగంలో అనుభవం కలిగిన డైరెక్టర్లు, ఉపాధ్యాయులచే శిక్షణ, ట్యూషన్‌తో పని లేకుండా, వినూత్న రీతిలో నూతన విద్యా విధానాన్ని అవలంబిస్తూ స్కూలులోనే హోం వర్కు చేయించి ప్రతి విద్యార్థి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకునే విధంగా తమ విద్యా విధానం ఉంటుందని తెలిపారు. సృజనాత్మకతను వెలికి తీయుట కొరకు ఆడియో, వీడియో ద్వారా శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఆఫీసు గది నుండి అన్ని తరగతులను పర్యవేక్షించుటకు క్లోజ్ సర్క్యూట్ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది జరిగిన బాలోత్సవంలో తమ స్కూలు విద్యార్థిని విద్యార్థులు రాష్ట్ర స్థాయిలోనే బహుమతులు గెలుచుకున్నారని తెలిపారు. కల్చరల్ అకాడమిక్ స్థాయిలో పోటీలు, ఎగ్జామ్స్‌లో ఏక పాత్రాభినయం, జనరల్ నాలెడ్జ్, డ్రాయింగ్, మట్టి బొమ్మలు, స్వతంత్ర సమరయోధులు, జాతీయ నాయకులు, వేషధారణలు అనేక పోటీల్లో పాల్గొని,రాష్ట్ర స్థాయిలోనే బహుమతులు గెలుపొందుతున్నారని పేర్కొన్నారు. చదువులోనే కాకుండా కాంపిటేటివ్ పరీక్షల్లో విద్యార్థులు పాల్గొన్నప్పుడే వారిలో మేధాశక్తిని పెంచిన వారం అవుతామని పేర్నారు. అందుకు ముందుకు నడిపిస్తున్న అధ్యాపక బృందాన్ని తల్లిదండ్రులను వారు అభినందించారు. పల్లగిరి వద్ద శ్రీ విద్యా విద్యాలయం ఈ ఏడాది పదవ తరగతిలో వంద శాతం ఫలితాలను చేసిందని, సిబిఎస్‌సి సంచలన విజయాలు నమోదు చేసుకుందని తెలిపారు. ఉన్నత స్థాయి లక్ష్యాలు సాధించటానికి కేరాఫ్ చిరునామాగా శ్రీ విద్యా పాఠశాలలు నిలుస్తోందన్నారు.

జాకీర్‌హుస్సేన్ కళాశాలకు పతకాలు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: జాతీయస్థాయిలో కొనసాగుతున్న జాకీర్ హుస్సేన్ కళాశాల పథకాల పరంపర కొనసాగుతూ ఉండటం చాలా సంతోషంగా ఉందని కళాశాల ప్రిన్సిపల్ ఎస్ మహాభాష తెలిపారు. మే 28నుండి జూన్ 3వరకు ఢిల్లీలోని గౌతమబుద్ధ యూనివర్సిటీలో నిర్వహించబడిన ఖేలో ఇండియా అంతర్ విశ్వవిద్యాలయ క్రీడలలో జూన్ 3న జరిగిన పురుషుల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో స్థానిక డాక్టర్ జాకీర్‌హుస్సేన్ కళాశాలకు చెందిన ఫస్ట్ బీకాం విద్యార్థి జి రాజశేఖర్ 109 కేజీల కేటగిరిలో తలపడి స్నాచ్‌లో 121 కేజీలు క్లీన్అండ్‌జర్క్‌లో 165 కేజీలు మొత్తం 286కేజీల బరువు ఎత్తి తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పథకం సాధించినట్లు తెలియజేశారు. కళాశాల పేరుతో పాటు కృష్ణా యూనివర్సిటీ పేరును జాతీయ స్థాయిలో మారుమ్రోగేలా చేసిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కళాశాలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్ అబ్దుల్ అమీద్‌ఖాన్ శిక్షణలో ఇప్పటికే కళాశాల విద్యార్థులు రాష్ట్ర మరి యు జాతీయ స్థాయిలో అనేక పథకాలు సాధించారన్నారు. కళాశాలకు ప్రాతినిధ్యం వహించిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు మస్తాన్‌వలీ నాగుల్‌మీరా జాఫర్ హర్షం వ్యక్తం చేశారు.

హైటెన్షన్ వైర్లు షిఫ్టింగ్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-కంచికచర్ల: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, ప్రజల శ్రేయస్సు కోసం వైసిపి ప్రభుత్వం కట్టుబడి ఉందని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు అన్నారు. కంచికచర్లలో మోడల్ కాలనీ, ఇందిరా కాలనీ, వసంత కాలనీలలో ఇళ్లను తాకుతూ వేలాడుతున్న 33 కెవి విద్యుత్ హైటెన్షన్ వైర్లు షిఫ్టింగ్ పనులను స్థానిక సబ్ స్టేషన్ వద్ద సోమవారం ఆయన శంకుస్థాపన చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ పనులకు విద్యుత్ శాఖ నుండి 90.75 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ టెక్నికల్ డైరెక్టర్ విజయ భారతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా మురళి మోహన్, ఎంపిపి బషీర్, జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి, సర్పంచ్ వేల్పుల సునీత, యర్రగుపూడి ఆనంద జ్యోత్స్న, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, రోజారమణి పాల్గొన్నారు.

రహదారులు అధ్వానం

ప్రజాశక్తి-వీరులపాడు: మండలంలో గ్రామాల్లో అంతర్గత రోడ్లు గ్రామాలకు అనుసంధానం చేసే రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. గోకరాజు పల్లి నుండి జుజ్జూరు వచ్చే రహదారి పై పెద్ద గొయ్యిపడి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఆదమరిస్తే ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. ఈ రోడ్డుపై నిత్యం ప్రజలు, వందలాది వాహనాలు, వివిధ గ్రామాల రైతులు ప్రయాణం చేస్తుంటారు. ఆర్అండ్‌బి అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారిని బాగు చేయాలని ప్రజలు వేడుకుంటున్నారు. మండలంలోని ఎల్లంక జుజ్జూరు రహదారి కూడా పూర్తిగా ధ్వంసమైంది. రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు ఉండటంతో రోడ్డు సరిగ్గా కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు మండలం మల్లెల గ్రామ శివారు బ్రిడ్జి వద్ద టాటా ఏస్, లారీ ఢీ కొట్టిన సంఘటనలో టాటా ఏస్ ఆటో డ్రైవర్ క్యాబిన్‌లో మరణించాడు. ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాలు ప్రకారం.... నల్లజర్ల నుండి ఖమ్మం జిల్లా కొణి జర్లకు చెరకు లోడుతో టాటా ఏస్ ఆటో విస్సన్నపేట- తిరువూరు రోడ్డులో సోమవారం సాయంత్రం వస్తుంది. మ ల్లెల శివారు బ్రిడ్జి వద్దకు రాగానే ఎదు రుగా వేగంగా వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ సంఘటలో రెండు వాహనాల క్యాబి న్లు నుజ్జునుజ్జు అవడంతో టాటా ఏస్ ఆటో డ్రైవర్ బాణాల రామ య్య(28) స్టీరింగ్ లో చిక్కుకుని అక్కడికక్కడే మృతిచెందాడు. క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన మృతదేహాన్ని బయటకు తీసి తిరువూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నివాస స్థలాల కోసం దళితుల ఆందోళన

ప్రజాశక్తి-గంపలగూడెం: గ్రామంలో అనేకమంది కుటుంబాలు ఇరుకులో బ్రతుకుతున్నాయని, కనీస నివాస స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్న తమకు ప్రభుత్వం నివాస స్థలాలను ఏర్పాటు చేయాలని సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కోట కళ్యాణ్ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలోనూ పెళ్లిళ్లు అయి మూడు నుండి నాలుగు కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయని, అటువంటి కుటుంబాల్లో తీవ్రమైన ఇబ్బందులు ఉన్నందున ఒక్కొక్క కుటుంబానికి రెండు చొప్పున నివేసిన స్థలాలను ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా గ్రామంలో స్థలాల ఏర్పాటు జరగలేదని, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామాల్లో నివేసిన స్థలాలు ఇచ్చినప్పటికీ సొబ్బాల గ్రామాన్ని మరిచినట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి సుబ్బాల గ్రామ దళితులకు నివేసన స్థలాలను త్వరలో కేటాయించాలని కోరారు. బాధితులు విడివిడిగా స్పందనలో అర్జీలు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గువ్వల సీతారామిరెడ్డి, జనసేన వెంకటేశ్వరరావు, బండి వీరబాబు, మల్లవర కుటుంబరావు, మద్దిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు మద్దతు ఇచ్చారు.

నేడు చెరువులకు వేలం

ప్రజాశక్తి-మైలవరం: జి.కొండూరు మండలంలోని పలు గ్రామాలలో వున్న ప్రభుత్వ చెరువులు చేపల పెంపకం కొరకు ఈ నెల 6వ తేదీన వేలంపాట నిర్వహిస్తున్నట్లు విజయవాడ డివిజన్ మత్స్యశాఖ అభివృద్ధి అధికారిణి పి అఖిల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చేగిరెడ్డిపాడు గ్రామంలోని వీరయ్య చెరువు, కుంటముక్కల తూర్పు చెరువు, పడమర చెరువు, వెంకటాపురం చెరువు, ఆత్కూరులోని ఊరచెరువులో చేపల పెంపకం కొరకు వేలంపాట నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 10.30 గంటలకు జి.కొండూరు తహశీల్దారు కార్యాలయంలో వేలంపాట జరుగుతుందని తెలిపారు.

కొనసాగుతున్న వేసవి శిక్షణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట గ్రేడ్ 1 శాఖా గ్రంథాలయంలో 29వ రోజు సోమ వారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం నిర్వహించారు. ముందుగా విద్యార్థులచే పుస్తక పఠనం చేయించడంజరిగింది. తదుపరి ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు కష్ణమూర్తి పర్యావరణం ఏవిధంగా పాడైపోయింది, పర్యావరణంను ఏవిధంగా పరిరక్షించాలో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి శ్రీమతి ఆలేటి. ప్రభ, గ్రంథాలయ సిబ్బంది రమేష్, సత్యవతి మరియు డి.వర్షిత, వాత్సల్య పాల్గొన్నారు.

దుర్గగుడిలో సరస్వతీ యాగం

ప్రజాశక్తి-వన్‌టౌన్: మూలా నక్షత్రం సందర్భంగా దుర్గగుడిలో సోమవారం యాగశాలలో సరస్వతీ యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహనాధికారి దర్బముళ్ల భ్రమరాంబ, ఉప కార్యనిర్వాహనాధికారి గురుప్రసాద్, కార్యనిర్వాహక ఇంజనీర్ ఎల్. రమాదేవి పాల్గొన్నారు. దుర్గమ్మను శ్రీ శంగేరి పాలిత శివగంగ (శివగంగ, కర్ణాటక రాష్ట్రం) పీఠాధిపతి పురుషోత్తమ భారతి స్వామీజీ దర్శించుకున్నారు.

12న విత్తన మహోత్సవం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలన్న ఉద్దేశ్యముతో ఈ నెల 12 వ తేదీన ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం లాం, గుంటూరులో వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా లాం వద్ద విత్తన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు డా. కె. ఎల్. రావు కృషి విజ్ఞాన కేంద్రం గరికపాడు సమన్వయకర్త డాక్టర్ పి వెంకట సుబ్బయ్య తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని పది వ్యవసాయ పంటల్లో వివిధ వంగడాలు గుంటూరులోని విక్రయాలకు అందుబాటు పెంచుతున్నట్లు తెలిపారు. ఈ విత్తన మహోత్సవానికి రైతులు హాజరై ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

శ్రమదానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని సాయిబాబా మందిరం ఎదురుగా ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో సోమవారం శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఫ్రంట్ సభ్యులు సిమ్మసత్తి మల్లీ, పరంధామయ్య తెలిపారు. అంబేద్కర్ విగ్రహ ఆవరణలో చెత్త చెదారం పేరుకుపోయి ఉందని మొక్కలకు నీరు పోయాక ఎండిపోయాయని పురపాలక సంఘం పర్యవేక్షణ పూర్తిగా కరువైందని వారు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవంలో భాగంగా ప్రాంగణాన్ని పరిశుభ్రం చేసి మొక్కలకు నీరు పోసి బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించినట్లు వారు తెలిపారు.

మంచినీటి సమస్యపై ఖాళీబిందెలతో నిరసన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి పేరుకే మున్సిపాలిటీ తప్ప మున్సిపాలిటీ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందాన ఉందని సిపిఎం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం 8, 9 వార్డులలో మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. మండువేసవిలో పిల్లపాపలతో కనీసం మంచినీళ్లు అందించలేని కొండపల్లి మున్సిపాలిటీ అధికారులు మరియు ప్రజాప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పన్నులు వసూలు చేయడంపై ఉన్న శ్రద్ధ ప్రజల అవసరాలను తీర్చడంలో ఉండటంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొండపల్లి మున్సిపాలిటీలో మంచినీటి సమస్య రోజురోజుకీ పెరుగుతూ ఉంది. ఒకపక్క ఎండలు మండుతున్న మరోపక్క మంచినీటి ఇబ్బందులతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. మంచినీటి సమస్య తక్షణమే పరిష్కరించి ప్రతి వార్డులో రెండు పూటల మంచినీరు సరఫరా అయ్యే విధంగా కొండపల్లి మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని పైపులైను లీకేజీలు పంపుహౌస్‌లో డ్యామేజీలకు మరమ్మత్తులు చేయకపోవడం సరైన నిధులు లేక మున్సిపల్ వర్కర్స్‌పై అధిక భారం పడుతుందని రోజుల తరబడి సమస్య పరిష్కారం అవ్వడం లేదని తక్షణమే నిధులు కేటాయించే విధంగా స్థానిక శాసనసభ్యులు చొరవ తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. మంచినీటి సమస్యని వీలైనంత తొందరగా పరిష్కరించాలని లేనిపక్షంలో కొండపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు డివైఎఫ్ఐ నాయకులు షేక్‌బాషా సిపిఎం మండల కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు.

ఖాళీబిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

పర్యావరణాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత : కలెక్టర్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మడ అడవుల ప్రాముఖ్యత గుర్తించి సముద్ర తీర ప్రాంతంలో పర్యావరణాన్ని కాపాడేందుకు మడ చెట్ల సంరక్షణ, అభివద్ధి, విస్తరణ ద్వారా మరింత వ్యాపింప చేయడం అందరి బాధ్యతని కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. సోమవారం ఉదయం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అటవీశాఖ పర్యావరణహిత జీవనశైలి (లైఫ్) స్థానిక గిలకలదిండిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మడ అడవుల సంరక్షణ, అభివద్ధి కొరకు, ఇతర జీవ వైవిధ్య సంబంధిత కార్యక్రమాలు చేపట్టేందుకు ముఖ్య అటవీ సంరక్షణ అధికారి ఎస్. శరవణన్, జిల్లా అటవీశాఖాధికారి కె. రాజశేఖరరావు, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావులతో కలిసి తొలుత పర్యావరణ ప్రతిజ్ఞ హాజరైన వారితో చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. రాజబాబు మాట్లాడుతూ, ఉవ్వెత్తు ఎగసిపడే కెరటాలకు అడ్డునిలిచే మడ అడవులు మానవమనుగడకు దోహదపడుతున్నాయన్నారు. మడ అడవులను ఈ సష్టి ప్రారంభంలోనే భగవంతుడు రూపొందించారని, సముద్రపు ఆటుపోట్లకు బలమైన కెరటాల ఉధతిని తగ్గించి తీరానికి రక్షణ కవచంగా ఉంచేందుకు మడ అడవులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కష్ణాజిల్లాలో దాదాపు 400 హెక్టార్ల విస్తీర్ణంలో మడ చెట్లు వ్యాపించాయని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు తన స్వహస్తాలతో మడ చెట్లను నిర్దేశించబడిన స్థలంలో నాటారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అటవీ సంరక్షణ అధికారి ఎస్. శరవణన్, మచిలీపట్నం తాహిసిల్దార్ సునీల్ బాబు, ఆర్ ఐ యాకూబ్, పట్టాభి రెడ్ క్రాస్ సభ్యులు, కష్ణా యూనివర్సిటీ విద్యార్థినీ విద్యార్థులు, గిలకలదిండి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్జన విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని ఎంపీడీవో దారపు శ్రీనివాస్ కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా గుడ్లవల్లేరు పంచాయతీ కార్యాలయం వద్ద పర్యావరణ పరిరక్షణపై అవగాహనా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంచే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. కాలుష్యం రాను రాను పెరిగిపోవడం వల్ల అనేక వ్యాధులకు గురికావాల్సి

మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

వస్తుందని వాటి బారిన పడకుండా ఉండాలంటే పర్యావరణ పరిరక్షణే ఆయుధమని వివరించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎజేయల్ నరసింహారావు, ఉమామహేశ్వరరావు, మాజీ సర్పంచ్ చాపరాల బాలాజీ రావు, పంచాయతీ, సచివాల సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు మొక్కలు నాటి సంరక్షించడం బాధ్యతగా గుర్తెరగాలని కేసీపీ చక్కెర కర్మాగార హెడ్ వై.సీతారామదాస్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని కేసీపీ, రోటరీక్లబ్ ఆధ్వర్యం లో సోమవారం మొక్కలు నాటారు. ఒక్కసారి వినియోగించి పారవేసే ప్లాస్టిక్, పాలిథిన్ కవర్ల వాడకానికి స్వస్థి పలికి గోనె, గుడ్డ సంచులను వాడాలని, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లుగా భావించి చెట్లను సంరక్షించు కోవాలన్నారు. ఈసందర్భంగా ఉద్యోగులు, కార్మికులు, సభ్యులతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. కార్మిక సంఘ నాయకుడు బాలసుబ్రమణ్యం, రోటరీక్లబ్ అధ్యక్షుడు సీహెచ్ వెంకటేశ్వరరావు, కార్యదర్శి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** : మండల పరిషత్ సమావేశపు హాలలో సోమవారం కారుణ్య యూత్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ అధ్యక్షులు తూము మధుసూధనరావు ఆధ్వర్యంలో ముత్తూట్ ఫైనాన్స్ విజయవాడ వారి సహకారంతో ఐసీడీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవం ఘనంగా జరిగింది. మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ముందుగా ఎమ్మెల్యే మొక్కలు నాటారు. వైసీపీ రైతు విభాగం ఉమ్మడి కష్ణా, గుంటూరు జిల్లాల జోనల్ ఇంచార్జి కడవకొల్లు నరసింహారావు ప్రసంగిస్తూ పర్యావరణ ప్రాముఖ్యత వివరించారు. కారుణ్య సంస్థకు ముత్తూట్ వారి సీఎస్ఆర్ నిధులతో స్క్రీన్, లాప్ టాప్, ప్రింటర్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అరుణ కుమారి, తహసీల్దార్ గోపాలకష్ణ, ఐసీడీఎస్ సీడీపీఓ భానుమతి, సూపర్ వైజర్ ఆదిలక్ష్మి, ఎంపీటీసీ మోపిదేవి ద్వారకానాథ్, సర్పంచులు గొరిపర్తి సురేష్ బాబు, వల్లూరు ఉమా, తోట శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి:** మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారిపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ కోసూరు అనూష అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. జాతీయ పర్యావరణ దినోత్సవంలో భాగంగా సోమవారం పంచాయతీ కార్యదర్శి ఉప్పాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వివిధ రకాల కార్యక్రమాలపై గ్రామ సభలో చర్చించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేశ్వరరావు, గ్రామ సచివాలయ కార్యదర్శి షహానా, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ కోసూరు శివ నాగమల్లేశ్వరరావు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : పర్యావరణ పరిరక్షణ ప్రజలందరి బాధ్యత అని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు సూచించారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణానికి చితం చేసేటువంటి ప్రాజెక్టులు భవిష్యత్తులో మన కళాశాల నుండి కూడా రావాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ బాబు కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఏ వీర కుమారి అందరి చేత పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కష్ణ ఎన్టీఆర్ గుంటూరు జిల్లాల రైతు విభాగం సాన్వయకర్త కడవకొల్లు నరసింహారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె వి శాంతకుమారి ఆర్ అంకారావు జ్యోతిర్మయి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం** : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం గన్నవరం వి కే ఆర్ కళాశాలలో పర్యావరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంగ్లీష్ అధ్యాపకురాలు జననీ మాట్లాడుతూ పర్యావరణం లేనిదే మనం లేమని, ప్రకతి లేనిదే మన అభివద్ధి లేదని, మన చుట్టూ ఉండే గాలి, నీరు, నేల, వాతారణం, వివిధ రకాల మొక్కలు, రకరకాల జంతువులను పర్యావరణ పేర్కొనవచ్చున్నారు. మనం వాటిని జాగ్రత్తగా చూసుకుంటే మనకు కావలసినవి వాటి నుండి దొరుకుతాయని తెలిపారు. అధ్యాపకులు నవీన్, జాషువా, సీతారాం పాల్గొన్నారు.

జగనన్న లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటుచేసిన జగనన్న లేఅవుట్లలో తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలని జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని అశ్వరావు పాలెం గ్రామంలో మండల పార్టీ నాయకులు ఆ గ్రామ పార్టీ నాయకులతో కలిసి లేఔట్లను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ తీసుకొని వెళ్లడానికి సరైన రహదారి సౌకర్యం కూడా లేదని రాబోయే వర్షాకాలంలో వర్షాల వల్ల రహదారులు బురదమయం అయితే లబ్ధిదారులు ఏ విధంగా మెటీరియల్ తరలించుకో గలుగుతారని ప్రశ్నించారు. అందువల్ల స్థానిక ఎమ్మెల్యే తక్షణమే స్పందించి మండలంలోని అన్ని లేఔట్లలో రోడ్లు డ్రైన్లు విద్యుత్ త్రాగునీరు లాంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జనసేన పార్టీ తరఫున ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. పార్టీ మండల ఉపాధ్యక్షుడు తుంగల నరేష్. గ్రామ పార్టీ అధ్యక్షులు దాసినేని నాగరాజు. ఎంపి టిసి సభ్యులు కటికల వసంత్. బొప్పన భాను. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోసూరు అవినాష్. మండలి శివ. గుగ్గిలం అనిల్, ఉప సర్పంచ్ నాగరాజు పాల్గొన్నారు.

యజమాని సంతకం నిబంధనను తొలగించాలి

- ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : కౌలు రైతులకు నష్టం చేకూర్చే చట్టాన్ని సవరించి యజమాని సంతకం తప్పని సరి అను నిబంధనను తొలగించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేశారు. డెల్టా ప్రాంతంలో 80 శాతం మంది కౌలు రైతులే వ్యవసాయంలో ఉన్నారని, కష్ణాజిల్లాలో రెండు లక్షల మంది పైగా కౌలు రైతులు ఉన్నారని,సొంత భూమి కలిగిన రైతులు సైతం వ్యవసాయం గిట్టుబాటు కానీ పరిస్థితులలో ఈరోజు కౌలు రైతులు వ్యవసాయాన్ని తమ భుజాలపై వేసుకుని ప్రజలందరికీ అన్నం పెడుతు న్నారన్నారు. అలాంటి కౌలు రైతులకు, ఎలాంటి రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతుల కోసం సి సి ఆర్ సి కార్డులు ఇవ్వటానికి 2019 కవులు రైతుల రక్షణ చట్టం తీసుకువచ్చింది కానీ, ఈ కార్డుల జారీలో భూ యజమాని సంతకం తప్పనిసరి చేయటంతో భూ యజమానులు ఎవరు సంతకం పెట్టటానికి ముందుకు రావడం లేదన్నారు. ఈ పరిస్థితులలో కౌలు కార్డులసంఖ్య తగ్గిపోతుందని పైగా బినామీ కార్డులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సి సి ఆర్ సి కార్డు లేకపోవడం వలన కౌలు రైతులకు రైతు భరోసా, ఈక్రాప్ నమోదు, బ్యాంకుల నుండి పంట రుణాలు, పంటల బీమా, పంటల నష్టపరిహారం , చివరకు వ్యవ సాయ ఉత్పత్తులు అమ్ముకొనుటకు కూడా కౌలు రైతులకు అవకాశం లేకుండా పోతుందన్నారు. అందు వలన ఈ చట్టాన్ని సవరించి యజమాని సంతకం తప్పనిసరి అను నిబంధనను తొలగించాలని డిమాండ్ చేశారు.

టీచర్ ట్రైనింగ్‌కు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-గన్నవరం : ఈవిద్యా సంవత్సరానికి స్పెషల్ డీఈడీ టీచర్ శిక్షణ ట్రైనింగ్(ఐడీడీ) కోర్సుకు ఎటువంటి ఎంట్రన్స్ లేకుండా ప్రత్యేక ఉపాధ్యాయ శిక్షణ ట్రైనింగ్ కు విద్యార్థుల నుండి దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు గన్నవరంలో ఉన్న హెల్పింగ్ హ్యాండ్స్ డీ.ఈ.డీ స్పెషల్ టిచర్ ట్రైనింగ్ కాలేజి సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ అన్నారు. సోమవారం రజిత వెంకట్ మాట్లాడుతూ స్పెషల్ డీ.ఈ.డీ ట్రైనింగ్ కొరకు ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసేవారు అర్హులని, ఒసి లకు 50 శాతం బిసి, ఎస్సి,ఇ.డబ్ల్యూ.సి, ఎస్టి, దివ్యాంగులకు 45 శాతం ఇంటర్మీడియట్ లో వచ్చిన వారు అర్హులని తెలిపారు. ఈ కోర్సు కోసం డైరెక్ట్ గా కాలేజి లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలు కొరకు 9154947771, 9100874698 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని రజిత వెంకట్ తెలిపారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : స్థానిక రుస్తుంబాద మునిసిపల్ హైస్కూల్ లో 1997- 98 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ కలయిక వేడుకలు ఆదివారం రస్తుంబాద మున్సిపల్ హైస్కూల్లో పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. 25 సవంత్సారాల తర్వాత కలుసుకున్న విద్యార్థిని , విద్యార్థులు ఒకరి నొకరు ఆప్యంగా పలకరించుకుని వారి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు, ఆనాటి మధుర స్మతులను గుర్తు చేసుకుంటు రోజంతా పాఠశాల ఆవరణలో గడిపారు. అనంతరం వారికి విద్యను బోధించిన గురువులకు గౌరవ ప్రదంగా పాదాబి వందనాలు చేసి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ మీరంతా ఏదో ఒక వత్తిలో లేదా ప్రభుత్వ ఉద్యోగులుగా ఉండి ఇప్పుడున్న పరిస్థితుల్లో మీకు ఎన్నో ఒత్తిళ్లు ఉన్న 25 సంవత్సరాలు తరువాత అందరూ కలవటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు కషి చేసిన ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నమాన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం జరిగేలా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు భారతి దేవి,సాంబశివరావు, వెంకటేశ్వరావు, సువర్చల దేవి, మైథిలి రాణి, నీరజ, పి.రామ్ దేవ్,టి వి. రఘు కాంత్, ఎం.శ్రీనివాసరావు, యు.శ్రీనివాసరావు, పలువురు పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం** : 10 వ తరగతి పూర్తి చేసిన 15 సంవత్సరాల తర్వాత 2007- 08 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల గెట్ టుగెదర్ లో వాణి విద్యానికేతన్ ప్రాంగణంలో సందడి చేశారు. వారి గురువులను దుశాలువాలతో సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువును శాలువాలతో సత్కరించి.. బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటుగా పూర్వ విద్యార్థులైన ఎం. ఉదయ శంకర్ , షేక్ ఖాలీషా, వి. మణి కిషోర్, బి. ప్రదీప్, అనూష , మానస పాల్గొన్నారు.

సబ్సిడీపై విత్తనాలు అందజేత

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు మండలం, కలువపాముల, రైతుభరోసా కేంద్రం ద్వారా రైతులకు 10 61 వరి విత్తనాలను కలవపాముల సర్పంచి పోనుగుమాటి బాలస్వామి, కలువుపాముల గ్రామ కార్యదర్శి లక్ష్మణరావు చేతుల మీదుగా రైతులకు సబ్సిడీ విత్తనాలను అందించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులను ఆదుకునేందుకు సహాయ సహకారాలు అందించడమే ప్రభుత్వం ముఖ్యఉద్దేశ్యమని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆర్బికే అసిస్టెంట్ కేజీయ, రైతులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి-చల్లపల్లి : పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షా కేంద్రా లను మచిలీపట్నం డివైఈవో యువి.సుబ్బారావు సోమవారం తనిఖీలు చేశారు. చల్లపల్లిలోని ఎస్సార్ వైఎస్సీ జూనియర్ కళాశాల, విజయా అకాడమీలోని పరీక్షా కేంద్రాలను సుబ్బారావు సందర్శించి పరీక్షలు జరుగుతున్న విధానాన్ని తనిఖీ చేశారు.

ఉరుసు మహోత్సవాలకు వితరణ

ప్రజాశక్తి-గుడివాడ : రూరల్ మండలంలోని మల్లాయి పాలేంలోని హజరత్ సయ్యద్ సాలార్ షా జౌలియా ఖాదరి దర్గా పెద్దలు సోమవారం నుండి రెండు రోజులు జరిగే ఉరుసు ఉత్సవాలకు హాజరుకావాలని టిడిని నాయకులు వెనిగండ్ల రాముని ఆహ్వానించారు. ఉరుసు ఉత్సవాలలో జరిగే ప్రార్థనలలో పాల్గొనాలని కోరారు. అనతరం మత పెద్దలకు వెనిగండ్ల రాము వితరణ అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకలు షేక్ ఇబ్రహిం, అమీన్ బేగ్, ముజఫర్, యాకూబ్, బేగ్ తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

సమాజంలో సరికొత్త వ్యాధులు ప్రబలేప్రమాదం ఉందని అన్నారు. ఎంఎల్‌ఎ విష్ణువర్ధన్ మాట్లాడుతూ డయేరియా వ్యాధి పక్షోత్సవాల సందర్భంగా వ్యాధి పట్ల ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. నీటి కాలుష్యం కారణంగా సక్రమించే డయేరియా పట్ల ఆరోగ్య శాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వ్యాధి ప్రబల కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుత వడగాల్పులను దృష్టిలో ఉంచుకుని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మధుమేహవ్యాధిగ్రస్తులకు ఉదయం 7 గంటలకే పరీక్షలు, అవసరమైన మందులు అందించాలన్నారు. డయేరియా వ్యాధి సోకిన పిల్లలకు అవసరమైన ద్రవ పదార్థాలు నిల్వతో పాటు ఆరోగ్య కార్యకర్తలు ప్రతి ఇంటిని సందర్శించినప్పుడు ఆయా గృహాలలో తల్లులకు డయేరియా వ్యాధి పట్ల అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్, అంగన్‌వాడీ కేంద్రాలలో ఓఆర్ఎస్, జింక్ నిల్వలు ఉంచుకోవాలన్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు డయేరియా వస్తే ముందుగా ఎవరిని సంప్రదించాలో తెలియజేయడం, ఇంటివద్దే ఓఆర్ఎస్ ద్రావణాన్ని తయారి చేసుకునే విధానాన్ని తెలియజేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంటాయని, డయేరియా సోకిన పిల్లలలో కనిపించే వ్యాధి లక్షణాలను తెలపడం, తల్లిపాలు తాగే పిల్లలకు డయేరియా వ్యాధి వచ్చినప్పటికీ తల్లిపాలు పట్ల వచ్చు అనే విషయం పై అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ముఖ్యంగా పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహించరాదని ప్రతి ఇంటి యజమానికి తెలియజేయాలని శాసనసభ్యులు మల్లాదివిష్ణువర్ధన్ అన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆవుతు శ్రీ శైలజారెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు టి. శ్రీకాంత్, శివరామ కృష్ణ, డియంహెచ్‌వో డా. యం సుహాసిని, డిప్యూటీ డియంహెచ్‌వో నళిని దేవి, డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డా. అమృత, సాంక్రమిక వ్యాధులు మరియు అసంక్రమిక వ్యాధుల నియంత్రణ స్టేట్ నోడల్ అధికారి డా. మోహన్‌కృష్ణ, జిల్లా అధికారి డాక్టర్ మాధవి, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ నరసింహ నాయక్, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మోతిబాబు, యుపిహెచ్‌సి వైద్య అధికారి డాక్టర్ డి.ఏసోబ్, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే ప్రైవేటీకరణ విధానాలే ప్రమాదాలకు కారణం

ప్రమాదంలో మరణించిన వారికి రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ సోమవారం విజయవాడ రైల్వేస్టేషన్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో బాబూరావు మాట్లాడుతూ రైళ్ళు ఒకదానికొకటి ఢీకొన్న ప్రమాదంలో 275 మందికిపైగా మరణించడం బాధాకరమన్నారు. ఈ దుర్ఘటనకు ప్రధాని, రైల్వే శాఖ మంత్రి నైతిక బాధ్యత వహించాలన్నారు. దీనిపై అవసరమైతే సిబిఐతో విచారణ చేయిస్తామని, ప్రమాదానికి కారణమైన వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని చెప్పి తప్పించుకుంటుందామని చూస్తే ప్రజలు సహించబోరని అన్నారు. రైల్వే ప్రమాదానికి తక్షణం నిర్దిష్ట కారణం ఎవరైనా, రైల్వే రంగంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వైఫల్యమే ఈ ప్రమాదానికి దారితీసిందని విమర్శించారు. రైల్వేలో మూడు లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయకపోవడం ప్రమాదానికి పరోక్షంగా ముఖ్యమైన కారణంగా ఉందన్నారు. ప్రయాణికుల భద్రతను కేంద్రం గాలికి వదిలేసిందని, వారి ప్రాణాలతో రైల్వే శాఖ, కేంద్రం చెలగాటమాడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు విజయవాడ రైల్వే స్టేషన్‌తో సహా ప్రధానమైన రైల్వే స్టేషన్లను ప్రైవేటు వ్యక్తులకు 99 ఏళ్లకు లీజుకు ఇస్తున్నారని, 150 రైల్వే రూట్లను ప్రైవేట్ పరం చేస్తున్నారని అన్నారు. అడ్డగోలు లాభాపేక్షతో రైల్వేను ప్రైవేటీకరించి దానిని వ్యాపార సంస్థగా కేంద్రం మార్చేసిందని, దీని ఫలితంగానే ప్రయాణీకుల ప్రాణాలకు విలువ లేకుండా పోయిందని అన్నారు. ప్రైవేటీకరణ విధానాలను విడనాడి ప్రయాణీకులకు రక్షణ కల్పించి, వారి భద్రతను గౌరవించే విధానం రావాలని అన్నారు. బిజెపి ప్రభుత్వ విధానపరమైన వైఫల్యమే ప్రమాదానికి కారణమన్నారు. ప్రధాని మోడీ వందే భారత్ రైలుకు ఎన్నో చోట్ల ప్రారంభోత్సవాలు చేశారని, ఒక రైలుకు ఇన్ని చోట్ల ప్రారంభోత్సవాలు ఎక్కడా చూడలేదని అన్నారని. వందే భారత్ రైలు గొప్పతనానికి పెద్దఎత్తున ప్రచారం పొందిన ప్రధాని మోడీ.. ప్రమాదం జరిగితే ఎందుకు నైతిక బాధ్యత వహించరని ప్రశ్నించారు. రాష్ట్రానికి రైల్వే ప్రాజెక్టులు ఇవ్వడంలేదని, వీటిపై రాష్ట్రంలో వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు నోరు మెదపడంలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వెస్ట్, సెంట్రల్ సిటీ కార్యదర్శులు బోయి సత్యబాబు, భూపతి రమణ, నాయకులు కె.దుర్గారావు, పి.కృష్ణ, నాగేశ్వరరావు, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత వ్యవధిలో పరిష్కారం చూపాలి

స్పందనలో కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ : స్పందనలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలకు నిర్ణీత గడువులో సహేతుకంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా. పి సంపత్‌కుమార్, డిఆర్‌వో కె. మోహన్‌కుమార్‌లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. స్పందనలో ఫిర్యాదు చేసిన ఏ ఫిర్యాదుదారు అయినా తన సమస్య పరిష్కారం కాలేదనే అసంతృప్తి లేకుండా అవకాశం ఉన్నంత వరకూ సంతృప్తికరమైన పరిష్కారాన్ని అందించేందుకు జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని ఆదేశించారు. అర్జీలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. స్పందనలో నమోదైన ప్రతి దరఖాస్తును సీరియస్‌గా తీసుకుని పరిష్కరించడంతోపాటు విచారణ నివేదికలను అప్‌లోడ్ చేయవలసి వుంటుందన్నారు. స్పందనలో 99 వినతులు నమోదు కాగా వీటిలో అత్యధికంగా రెవెన్యూ శాఖలో 46, పోలీస్ 15, విద్య 12, పంచాయతీరాజ్ 5, ఉపాధి కల్పన 3, యంఎయుడి 2, సర్వే అండ్ సెటిల్‌మెంట్ 2, విభిన్నప్రతిభావంతులు 2, సహకార శాఖ 2, ఏపిఎస్‌పిడిసిఎల్ 2, వైద్య 1, అటవీ 1, దేవదాయ శాఖ 1, పశుసంవర్థక శాఖ 1, డిఆర్‌డిఏ 1, సాప్ 1, మత్స్య 1 గ్రామ వార్డు సచివాలయం 1 శాఖలలో అర్జీలు నమోదయ్యాయన్నారు. జిల్లాలోని డివిజనల్ అధికారులు, ఆయా మండలాల యంపిడీవోలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో వర్చువల్‌గా జిల్లా కలెక్టర్ పరిష్కారమయ్యే వినతులను అక్కడికక్కడే పరిష్కరించారు. స్పందన కార్యక్రమంలో డిఆర్‌డిఏ పీడీ కె.శ్రీనివాస్, డిఎస్‌వో పి కోమలి పద్మ, డ్వామా పిడి జె. సునీత, ఐసిడిఎస్ పిడి జి. ఉమాదేవి, డిఈవో సివి రేణుక, హౌసింగ్ పిడి రజినీ కుమారి, పశుసంవర్థక శాఖ జెడి కె. విద్యాసాగర్, జిల్లా సర్వే అధికారి కె. సూర్యారావు, డిసిహెచ్ సిహెచ్ శైలజ, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి కె. అనురాధ, ఉద్యాన శాఖ జిల్లా అధికారి బాలాజీ కుమార్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఎస్ నాగమణమ్మ, మార్కెటింగ్ ఏడి కిశోర్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సర్దుబాటు ఛార్జీల పేరుతో విద్యుత్ భారం

వినియోగదారుల కష్టాలను తెలుసుకున్న సిపిఎం బృందం

K STATUS	PRESENT	PREVIOUS
	01	01
VAH	1492	1491
LAR	0	0
AR	0	0
LLING PERIOD	May 23 -	Jun 23
D MTR KWH		
D MTR KVAH		
LLED UNITS		1 Kwh/0 Kvah
ERAGE UNITS		
LAR EXPORT UNITS		121
T UNITS		0
l Type		KWH BILLING
ter ing Type		LT SIDE
CORDED M.D : 0.01kVA		MF :1.00
LLED M.D :2.00 kVA		PF :0.00
IN/ENERGY CHRGS		1.90
XED CHARGES		20.00
STOMER CHARGES		25.00
ECTRICITY DUTY		0.06
NTEREST ON ED		0.00
URCHARGE		25.00
RID CHARGES		0.00
HORT FALL		0.00
THER CHARGES		0.00
DJUSTMENTS		0.00
RUE-UP (11/36)		0.00
PPCA Charges (05/2021)		0.00
PPCA Charges (04/2023)		14.00
oss/Gain (+ /)		0.04
OVT SUBSIDY		0.00
BILL AMT		86.00
ARREARS		107.00
TOTAL DUE		193.00
AGL Demand		0.00

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : ప్రజలపై వివిధ రకాలుగా విద్యుత్ భారాలను మోపి వారిని వైసిపి ప్రభుత్వం నిలువు దోపిడీ చేస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. ఒకేసారి మూడు రకాల సర్దుబాటు ఛార్జీల భారం మోపిందన్నారు. విజయవాడలోని అజిత్ సింగ్ నగర్, పాయకాపురం, శాంతినగర్ తదితర ప్రాంతాల్లో బాబూరావుతోపాటు పలువురు సిపిఎం నేతలు పర్యటించి ఇంటింటికి తిరిగి విద్యుత్ బిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులపై భారాలను అడిగి తెలుసుకున్నారు. వారి బిల్లులను పరిశీలించి ఏపి రూపాల్లో భారం పడిందో వినియోగదారులకు అర్థమయ్యేలా వివరించారు. ఈ సందర్భంగా వినియోగదారులు తమకు వచ్చిన బిల్లుల గురించి గోడు వెళ్లబోసుకున్నారు. ప్రతిబిల్లులోనూ 2014 -19 ట్రూ అప్ ఛార్జీలు, 2021 మే, 2023 మే సర్దుబాటు ఛార్జీల భారాలను మూడు విడివిడిగా వినియోగదారులపై ప్రభుత్వం మోపింది. విజయవాడ అజిత్ సింగ్‌నగర్‌లో ఓ వినియోగదారుడు నెలకు 12 యూనిట్లు వినియోగించుకున్నారు. దీనిపై రూ.22.80 ఛార్జీ విద్యుత్ శాఖ వేసింది. అదనంగా ఫిక్స్ ఛార్జీలు రూ.20, కస్టమర్ ఛార్జీలు రూ.25, సర్దుబాటు ఛార్జీలు వరుసగా మూడు రూ.55.65, రూ.28.35, రూ.13.60 వేయగా, మొత్తం కలిపి రూ.191 బిల్లు వచ్చింది. ట్రూ అప్ ఛార్జీలన్నీ కలిపి రూ.9760 (51 శాతం వరకు) వేశారు. మొత్తం ఆ నెలలో వినియోగించుకున్న విద్యుత్‌కు బిల్లు 12 శాతం, కొసరు ఛార్జీలు 88 శాతం పెరిగాయి. మరో వినియోగదారుడు ఇదే నెలలో ఒక యూనిట్ విద్యుత్‌ను వినియోగించారు. రూ.1.90 ఛార్జీ వేశారు. అయితే మొత్తం బిల్లు రూ.86 వచ్చింది. ఆ నెలవాడిన కరెంటు బిల్లు 2.5 శాతం, సర్దుబాటు, ఇతర ఛార్జీలు రూ.97.5 శాతం పెరిగింది. మరో వినియోగదారుడు వినియోగించుకున్న విద్యుత్తుకు బిల్లు రూ.3,659, సర్దుబాటు ఛార్జీలు రూ.54.56, రూ.89.65, రూ.154.80 కలిపి మొత్తం సర్దుబాటు ఛార్జీలు రూ.300 (10 శాతం) పెరుగుదలతో వచ్చాయి. మరో వినియోగదారుడు 101 యూనిట్లు వినియోగించుకోగా, రూ.309 విద్యుత్ ఛార్జీ వేశారు. సర్దుబాటు ఛార్జీలు రూ.123.71 (40 శాతం), ఎఫిక్స్, కస్టమర్, ఇతర ఛార్జీలు అన్నీ కలిపి రూ.519 బిల్లు వచ్చింది. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ప్రజలపై ప్రభుత్వం రూ.6 వేల కోట్ల అదనపు భారం వేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు బి.రమణారావు, సిహెచ్.శ్రీనివాస్, అరుణ, నాగార్జున, మూర్తి, మారుతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాజధాని ప్రాంత అభివృద్ధిని విస్మరించిన పాలకులు : బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : అమరావతిని, రాజధాని ప్రాంతాభివృద్ధిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దెబ్బతీశాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు విమర్శించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని సిపిఎం నేతలు, కార్యకర్తల వర్క్‌షాప్ సోమవారం నగరంలోని మాకినేని బసవన్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బాబూరావు మాట్లాడుతూ మెట్రో రైలు ఊసే లేకుండా చేశారని, ప్రజా రవాణా వ్యవస్థకు ప్రత్యామ్నాయం చూపలేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఆస్తి పన్ను, చెత్త పన్ను, విద్యుత్ ఛార్జీల రూపంలో ప్రజలపై విపరీతమైన భారాలు మోపాయన్నారు. ఇళ్ళు, ఇళ్ల స్థలాలు, ఇళ్లపట్టాలు, రిజిస్ట్రేషన్లపై ప్రచార ఆర్భాటమే తప్ప ప్రజలకు చేసింది స్వల్పమన్నారు. విజయవాడ నగరపాలకసంస్థకు, దుర్గగుడి అభివృద్ధికి నిధులు ఇస్తానని ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి విస్మరించారన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో ఫ్లైవర్, అండర్ బ్రిడ్జిల నిర్మాణం నిలిచిపోయిందన్నారు. ఎంఎల్‌ఏ మల్లాది విష్ణు ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్ష పదవిలో ఉన్నా నియోజకవర్గానికి, నగరానికి ప్రణాళికా లేదు, అభివృద్ధి లేదని అన్నారు. సిపిఎం, వామపక్షాలు, ప్రజాసంఘాల కార్యకర్తలపై అక్రమ కేసులు మోపటం తప్ప ప్రజలకు చేసిందేమీలేదన్నారు. గత టిడిపి ప్రభుత్వంలోనూ అనేక అంశాల్లో అభివృద్ధి కొరవడిందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.కాశీనాథ్, కె.శ్రీదేవి, ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, నాయకులు బోయి సత్యబాబు, బి.రమణారావు, కె.దుర్గారావు, పి.కృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బాబూరావు

కిడ్నీ వ్యాధితో మృతి

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఎన్టీఆర్ జిల్లా ఏ కొండూరు మండలం గొల్లమందల తండాకు చెందిన భూక్య కాలో(65) గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ సోమవారం మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భూక్య కాలో కుటుంబాన్ని సిపిఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు భూక్య మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా చేపల చెరువు తవ్వకంపై చర్యలు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - తిరువూరు : అక్రమంగా చేపల చెరువు తవ్వకం అనే శీర్షికతో ప్రజాశక్తి మినీ ఎడిషన్‌లో సోమవారం ప్రచురితమైన కథనానికి మత్స్య శాఖ అభివృద్ధి అధికారి స్పందించారు. చెరువు తవకంపై సమగ్ర దర్యాప్తు చేసి నివేదిక ఇవ్వాలని తహశీల్దార్‌ను కోరినట్లు ఆయన ప్రజాశక్తికి తెలిపారు. అయితే మత్స్యశాఖ అభివృద్ధి అధికారి, లక్ష్మీపురం విఆర్‌ఓలు అనధికారికంగా చేపల చెరువు తవ్విన వ్యక్తిని తీసుకుని సోమవారం సాయంత్రం తహశీల్దార్ వద్దకు తీసు కొచ్చారు. తదుపరి చర్యలు ఎలా ఉంటాయో వేచి చూడాల్సి ఉంది.

'కొమ్మారెడ్డి' బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - విజయవాడ : జాతీయ పౌర, పర్యావరణ పరిరక్షణ జాతీయ ఉపాధ్యక్షునిగా గుంటూరు జిల్లాకు చెందిన కొమ్మారెడ్డి బ్రహ్మానందరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షునిగా, ఆర్‌పిఐ రైతు విభాగం జాతీయ అధ్యక్షునిగా ఆయన వ్యవహరిస్తున్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యూఢిల్లీలోని రాజ్యాంగ క్లబ్ వేదికగా నిర్వహించిన ప్రత్యేక సదస్సులో బ్రహ్మానందరెడ్డికి నియామకపత్రాన్ని నేషనల్ సివిల్, ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ఇంటర్నేషనల్ ఎన్జీఓ జాతీయ అధ్యక్షులు విజయరాజే థమాల్, జాతీయ పౌర పర్యావరణ పరిరక్షణ జాతీయ ప్రధాన కార్యదర్శి మదన్‌పాటిల్ అందించారు. అనంతరం జాతీయ ఉపాధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం కొమ్మారెడ్డి మాట్లాడుతూ కావేరీ నది తరహాలో కృష్ణానదిని శుద్ధి చేసి మెరుగుపరచాలని ఆకాంక్షించారు. చెట్ల పెంపకం, నదుల సంరక్షణ పర్యావరణ పరిరక్షణ ద్వారా వాతావరణ కాలుష్యాన్ని తగ్గించొచ్చని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా ముఖ్యమైన ప్రతినిధులు పాల్గొన్నారు. పర్యావరణ సమస్యలపై కూలంకుషంగా చర్చించారు. అంతకుముందు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(అథవాలే) జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి రాందాస్ అథవాలేను మర్యాదపూర్వకంగా డిల్లీలోని ఆయన నివాసంలో కలిశారు. జాతీయ పౌర, పర్యావరణ పరిరక్షణ కార్యదర్శిగా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి - మైలవరం : ఈనెల 12వ తేదీ నుండి విజయవాడలో జరిగే కౌలు రైతుల పాదయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం మైలవరం మండలం గణపవరం గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు. కౌలు రైతు సంఘం బాధ్యులు సందీప్, ఇస్మాకు తదితరులు పాల్గొన్నారు.

ఒడిషా రైలు ప్రమాద మృతులకు నివాళి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఒరిస్సా రైలు ప్రమాద దుర్ఘటనలో మరణించిన వారికి ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో, సోమవారం ఎల్ ఐ సి ఉద్యోగులు స్థానిక ఎల్ ఐ సి డివిజనల్ కార్యాలయం ముందు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి ఘనమైన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఐసిఇయు ప్రధాన కార్యదర్శి జి. కిషోర్ కుమార్ మాట్లాడుతూ, సాంకేతిక లోపమైన మానవ తప్పిదమైనా వ్యవస్థీకత పొర పాట్లయినా, మానవ సమాజ పరిణామ క్రమంలో ఒరిస్సా రైలు ప్రమాద దుర్ఘటన మానవత్వానికే మచ్చగా మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తపరిచారు. 275 మంది మతి చెందటం, వెయ్యి మందికి పైగా క్షతగాత్రులై ఆసుపత్రిపాలవటం తీవ్ర విషాదమన్నారు. మతుల కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. సీనియర్ నాయకులు ఎన్. ధనుంజయరావు మాట్లాడుతూ, రైల్వే రంగ ప్రైవేటీకరణ వలన బాధ్యతారాహిత్యం పెరుగుతోందని, శాశ్వత ప్రాతిపదికన ఖాళీగా ఉన్న లక్షలాది ఉద్యోగాలను భర్తీచేయవలసిన ఆవశ్యకత ఉందన్నారు. అధ్యక్షులు జె. సుధాకర్ మాట్లాడుతూ, ఒరిస్సా రైలు ప్రమాద మతులకు త్వరితగతిన "క్లెయిములను పరిష్కరించేందుకు అవసరమైన హెల్త్ డెస్క్ లను ఎల్ ఐ సి ఏర్పాటు చేసిందని, ఎఐఐఇఎ సభ్యులు కూడా అనుపత్రులలో ఉన్న క్షతగాత్రులకు విశేషమైన సేవలను అందించటం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్యాండిల్ లైట్ ప్రదర్శనలో ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొని మతిచెందిన వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టి.చంద్రపాల్, ఎల్.రాజశేఖర్, వి.ఆర్. ఎన్. ఠాగూర్, బిహెచ్. మాధుర్ జి. రామాంజ నేయులు, వై. స్వామినాథ్ తదితరులు నాయకత్వం వహించారు.

రైల్వే ప్రైవేటీకరణను ఆపాలి : సిపిఎం.

కేంద్ర ప్రభుత్వం రైల్వే శాఖలో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడం వలన, ఉద్యోగులకు పనిభారం వలన రైల్వే ప్రమాదాలకు కారణం అవుతుందని, దేశవ్యాప్తంగా రైల్వే శాఖలో ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సిపిఎం పార్టీ మచిలీపట్నం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో మచిలీపట్నం రైల్వే స్టేషన్ వద్ద ఒరిస్సా రైలు ప్రమాదంలో మతులకు సిపిఎం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ రైల్వేసిగ్నల్ వ్యవస్థ సరిగా లేకపోవడం వలన రైలు ప్రమాదం జరిగిందని అన్నారు. ఆర్భాటంగా వందే భారత్ రైలులను ప్రారంభిస్తుంది కానీ, స్పీడ్ కి అనుగుణంగా రైలు పట్టాలని నిర్మించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కే శర్మ, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రాజేష్, సీనియర్ నాయకులు ఎస్ ధనుంజయరావు, సిఐటియు కార్యదర్శి సిహెచ్ జయరావు, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు రావి వెంకట్రావు, ఎండి యూనస్, నాయకులు ఈడే రామారావు, కె అంబా ప్రసాద్, ఐద్వా నాయకురాలు మర్రరపు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్న ఎల్ఐసి ఉద్యోగులు

కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రకృతి వనరుల విధ్వంసంతో మనుగడ ప్రశ్నార్థకం : బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవినగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గంలో విచ్చలవిడిగా సాగుతున్న ప్రకతి వనరుల విధ్వంసం కారణంగా ఈ ప్రాంత మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుద్ధ ప్రసాద్ విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గం దివి ప్రాంతం తరచూ ప్రకతి వైపరీత్యాలకు గురవుతూ ఉండే ప్రాంతమని సముద్రంలో ఏ చిన్నపాటి అలజడి తలెత్తిన ఈ ప్రాంత వాసులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవనం సాగించాల్సిన దుస్థితి కొనసాగుతుందని తెలిపారు. గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో నాగాయలంక కోడూరు మండలాల్లోని తీర ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున ఇసుక బుసక అక్రమ రవాణా సాగుతుందని, దీనికి పాల్పడే అక్రమార్కులు సిఆర్జెడ్ నిబంధనలను వాల్టా చట్టాలను ధిక్కరించి తమ స్వార్థానికి వ్యవస్థలను ప్రభావితం చేస్తున్నా ఆ చట్టాలను కాపాడాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధ్యత రాహిత్యమని బుద్ధ ప్రసాద్ అన్నారు, అదేవిధంగా ఆరు మండలాల నుంచి ప్రవహించే కష్ణా నదికి అటు ఇటు ఉన్న ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ఇసుక కూడా తవ్వేస్తున్నారన్నారు.

బాల కార్మిక నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి : జడ్జి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : అధికారులు, సామాజిక స్పహ కలిగిన ప్రజలు బాల కార్మికులను గుర్తించి వారిని ఆపనుల నుంచి తొలగించి సురక్షిత ప్రాంతాలకు తరలించి విద్యాబుద్ధులు చెప్పే స్వచ్ఛంద సంస్థల్లో చేర్పించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని ఉయ్యూరు సివిల్ కోర్టు జడ్జి కె.శ్రీహరి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా సోమవారం తోట్లవల్లూరు ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మొక్కలు నాటి ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించుకునే విధంగా మొక్కలు నాటాలని సూచించారు. మానవాళి జీవనాధారానికి అవసరమైన ఆక్సిజన్ వద్ధి చెందాలంటే మొక్కలు విరివిగా పెంచాలని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకునే మొక్కలను పెంచే ప్రక్రియ చేపట్టాలని సూచించారు. వివిధ ప్రాంతాలలో ఉన్న బాల కార్మికులను గుర్తించి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని, బాల్యవివాహాలను అడ్డుకుని ప్రజల్లో అవగాహన కల్పించాలని, మెరుగైన సమాజానికి ప్రతి ఒక్కరు తమ వంతు కషి అందించాలని ఆయన కోరారు. తాసిల్దార్ కే.వెంకట శివయ్య, ఎస్సై,ఉయ్యూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాగిత గోపీచంద్, అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పల్లి అశోక్, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

చెరువును బాగుచేయాలని వినతి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ గ్రామానికి ప్రధాన మంచినీటి చెరువుగా ఉన్న గుర్రపు చెరువును తక్షణమే పరిశుభ్రం చేయించి వ్యర్థాలను తొలగించి చుట్టూ ఫెన్సింగ్ వేయించాలని కోరుతూ జనసేన పార్టీ నాయకులు సోమవారం పంచాయతీ అధికారులకు వినతి పత్రం అందజేశారు. జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు ఆధ్వర్యంలో గుర్రపు చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ చెరువులు నాచుతోపాటు పిచ్చి మొక్కలు వ్యర్థ పదార్థాలు చెరువు గట్టుపై కాళీ మద్యం సీసాల తో అపరిశుభ్రంగా ఉందని మొక్కలను క్లీన్ చేయించి మంచినీటి చెరువును పరిశుభ్రం చేయించడం ద్వారా ఆ నీటిని పట్టణ ప్రజలు ఉపయోగించుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ఉపాధ్యక్షురాలు భోగాది రాజ్యలక్ష్మి, ఆళ్ల మల్ల చందు బాబు, గుగులోతు కిరణ్ నాయక్ పాల్గొన్నారు

సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా సిద్ధం : ఎస్‌పి

సమస్యలు వింటున్న ఎస్‌పి జాషువా

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : సమస్య ఏదైనా చట్ట పరిధిలో పూర్తిస్థాయి విచారణ జరిపి, పరిష్కారం అందించడానికి కష్ణాజిల్లా పోలీస్ ఎల్లవేళల సిద్ధంగా ఉంటుందని జిల్లా ఎస్పీ పి జాషువా అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్పందనలో ప్రజల వద్ద నుండి స్వయంగా ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యకు గురించి దిగులు పడకుండా ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదును సానుకూలంగా విని, నిర్ణీత సమయం లోపల చట్టపరిధిలో పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు.

స్పందనలో స్వీకరించిన కొన్ని ఫిర్యాదులు

పెడన గ్రామానికి చెందిన రాగి శ్రీలక్ష్మి టైలరింగ్ క్లాత్ వ్యాపారం నిమిత్తం స్టేట్ బ్యాంక్‌ను సంప్రదించింది. ప్రధానమంత్రి ముద్ర లోన్ కొరకు బట్టల వ్యాపారి నందం జగదీష్ వద్ద కొటేషన్ తీసుకుని బ్యాంకు సమర్పించి బ్యాంకు లోను రూ 1,33,508 పొందింది. సదరు లోన్ చెక్కును మూర్తి అండ్ కో పేరు మీద డిపాజిట్ చేసింది. అయితే నందం జగదీష్ వ్యాపారానికి బట్టలు ఇవ్వడం, షాపు తీయటంగానీ లేదని ఇబ్బందికి గురి చేస్తున్నాడని ఎస్పీకి ఫిర్యాదు చేసింది.అలాగే మోపిదేవి మండలంకు చెందిన కొక్కిలిగడ్డ రాణి 2011లో మచిలీపట్నం బలరాముని పేటకు చెందిన కొక్కిలిగడ్డ దుర్గారావుతో వివాహమైంది. ఇద్దరు పిల్లలు సంతానం కలిగిన తరువాత భర్త చెడు వ్యసరాలకు బానిసైయ్యాడు. ఆలనా, పాలన చూసుకోకుండా ప్రతిరోజు మద్యం సేవించి ఇంటికి వచ్చి తనను పిల్లలను ఇష్టం వచ్చినట్లు తిడుతూ, కొడుతూ అదనపు కట్నం తీసుకురావాల్సిందిగా చిత్రహింసలకు గురి చేస్తున్నాడని ఫిర్యాదు చేసింది. పుట్టింట్లో తమతో ఉంటున్న పిల్లలను రెండు వారాల క్రితం ఆమె భర్త నాలుగు రోజులు పిల్లలను తీసుకుని వెళ్ళి, తీసుకువచ్చి దింపుతానని నమ్మబలికి పిల్లలను పంపకుండా ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాడుతున్నాడని తెలిపింది. పిల్లల్ని తమ వద్దకు చేర్చాలని కోరుతూ ఎస్పీని కోరింది. యనమలకుదురు డొంక రోడ్డుకు చెందిన అర్షతున్నిసా 2021 లో భర్తకి పరిచయస్తుడైన బంటుమిల్లి గ్రామానికి చెందిన హబీబుల్లా వద్ద రూ 10 లక్షలు ప్రైవేటు చీటీలో కలిసినట్లు తెలిపింది. అయితే చీటీ పాడే సమయంలో 50 సెంట్లు సొంత పొలమును హామీగా తన పేరుపై హబీబుల్లా తనఖా రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆరు నెలల నుండి చీటీ డబ్బులు కట్టలేక పోయినట్లు పేర్కొంది. అయితే హబీబుల్లా అధిక వడ్డీ, చక్రవడ్డీలు కలిపి తనకా రిజిస్ట్రేషన్ చేసిన పోలమును తీసుకుంటానని, కాదంటే అంతు చూస్తామని బెదిరిస్తున్నట్లు ఎస్పీ ఫిర్యాదు చేసింది.

సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-గుడివాడ : ఈ నెలలో గుడివాడలో జరిగే ముఖ్యమంత్రి పర్యటన పురష్కరించుకుని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా ఎస్పి.పి జాషువా, ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త తలసీల రఘురాం, మాజీ మంత్రి, ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని)లు సోమవారం మల్లాయపాలెం టిడ్కో గహాల వద్ద ముఖ్యమంత్రి కార్యక్రమం ఏర్పాట్లు పరిశీలించారు. అనతనరం హెలిప్యాడ్ ఏర్పాటుకు స్థల పరిశీలన, ఏర్పాట్లును ముఖ్యమంత్రి భద్రతా విభాగం, జిల్లా పోలీస్, రెవిన్యూ, ఆర్.అండ్.బి సంబంధిత అధికారులతో చర్చించారు. టిడ్కో గహా సముదాయాల వద్ద ఏర్పాటు చేసిన వైయస్సార్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించుటకు కావసిన ఏర్పాట్లు చేయాలని చూచించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఆర్డీవో పద్మావతి, టిట్కో ప్రాజెక్ట్ అధికారి బి.చిన్నోడు, గుడివాడ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, అధికారులు పాల్గొన్నారు

జగనన్న విద్యా కానుక పంపిణీ

ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ మండలవిద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలలకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీని సోమ వారం ప్రారంభిం చారు. తొలి రోజు నిడుమోలు కాంప్లెక్స్ పరిధిలోని నిడుమోలు, మంత్రి పాలెం, అవురిపూడి పంచాయతీల పరిధిలో గల జడ్పీ, మండల పరిషత్ యాజమాన్యాల లోని పాఠశాలలకు వాటిని అందజేశారు, ఆయా పాఠశాలల్లో గల 438 మంది విద్యార్థులకు సరిపడ జగనన్న విద్యా కానుక కిట్లు ను స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ గానున్న నిడుమోలుహై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ అన్నపూర్ణమ్మకు ఎంఈఓ ఎన్. శివశంకరరావు పర్యవేక్షణలోఅందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు సి ఆర్ పిలు పంది కష్ణార్జునరావు, కంచర్ల ఆంజనేయులు, చీలి నాగరాజు, తాతా సమర్పణరావు, సిహెచ్ శ్రీమన్నారాయణ, సిహెచ్ హిమజ, డేటా ఎంట్రీ ఆపరేటర్ టి మురళీకష్ణ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతుల యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - గుడివాడ : కౌలు రైతు కార్డుని యజమాని సంతకం లేకుండా కార్డులు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు. గుడివాడ సిపిఎం పార్టీ కార్యాలయంలో కౌలు రైతుల యాత్ర పోస్టర్ ఆవిష్కరణ సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ కౌలు రైతుల పేరుతోనే ఈ క్రాపింగ్ చేయాలన్నారు. పంట రుణాలు బీమా నష్టపరిహారాలు కౌలు రైతులకే అందించాలన్నారు. ఈ కార్యక్రమంలోఎం నాగమల్లేశ్వరరావు గౌడ్ కౌలు రైతు సంఘ కార్యదర్శి సంపంగి గణపతిరావు, మాతంగి, కృష్ణా ఐద్వా కార్యదర్శి పి రజిని తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

నేడు వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక చిట్టినగర్లోని శ్రీ పద్మావతి గోదాదేవి సమేత గరుడాచలస్థిత శ్రీ వేంకటేశ్వరస్వామి పుష్కర బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం పెద్ద సంఖ్యలో యాత్రికులు స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీమహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం కమిటీ

అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, గౌరవ అధ్యక్షులు బెవర నారాయణ, కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం శ్రీవారి కళ్యాణ మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించేందుకు పాలకమండలి ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమంలో పొట్నూరి దుర్గాప్రసాద్, కామందుల నరసింహారావు, పిళ్లా విజయ్, పోతిన బేసికంటేశ్వరుడు, ఈది ఎల్లారావు గూడేల రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

మండపం నిర్మించాలని వినతి

ప్రజాశక్తి-వన్‌టౌన్: యాత్రికుల కోరిక మేరకు ప్రస్తుతం నిర్మిస్తున్న షాపుల స్థానంలో మండపం నిర్మించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని దేవాదాయశాఖ అధికారులకు కొత్తపేటలోని శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థానం కమిటీ

అధ్యక్షులు వంజరపు సూర్యారావు, సెక్రటరీ మురపాల దుర్గారావు తదితరులతో కూడిన కమిటీ అధికారులకు ఒక వినతిపత్రం సమర్పించింది. సోమవారం దేవాదాయశాఖ అధికారులు యాత్రికుల, కమిటీ సభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. స్వామివారి కల్యాణ మండపం ఎదురుగా ఉత్తరం వైపున నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ బదులుగా మండపం నిర్మించాలని దేవాదాయశాఖ ప్రాంతీయ సంయుక్త ఉన్నతాధికారికి దేవస్థానం కమిటీ వినతిపత్రం అందజేసింది.
రైటప్: అర్జీలను స్వీకరిస్తున్న దృశ్యం

గడువులోగా అర్జీలను పరిష్కరించాలి : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: నిర్దేశించిన గడువులోగా అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. విఎంసిలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం స్పందన కార్యక్రమంజ రిగింది. ఈయా విభాగాల ఉన్నతాధికారులతో కలిసి నిర్వహించిన ఈ స్పందన కార్యక్రమానికి నగరంలోని ఆయా ప్రాంతాల ప్రజలు వారి వారి సమస్యలపై అర్జీలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్పందనలో వచ్చిన అర్జీల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరారు. అర్జీదారుని సమస్యను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నగరపాలక సంస్థ కల్పిస్తున్న మౌలిక సదుపాయాలలో వారు ఎదుర్కొను ఇబ్బందుల పట్ల అర్జీదారుల సంతప్తే లక్ష్యంగా, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. గతవారం వచ్చిన సమస్యల పరిష్కారం పై కమిషనర్ అధికారులతో సమీక్షించి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. మూడు సర్కిల్ కార్యాలయాల్లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో మూడు అర్జీలు సమర్పించారు.

అర్జీలను స్వీకరిస్తున్న కమిషనర్

ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వెలంపల్లి, కమిషనర్

జగ్గయ్యపేటలో...

విద్యాధరపురంలో...

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కండి : వెలంపల్లి

ప్రజాశక్తి-విజయవాడ

ప్రతి జీవికీ జీవనాధారమైన ప్రకతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, పర్యావరణ పరిరక్షణా చర్యలలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణా దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 'పర్యావరణహిత జీవనశైలి'పై అవగాహనా సైకిల్ ర్యాలీని స్థానిక 35వ డివిజన్ కార్పొరేటర్ బలసాని మణెమ్మ ప్రారంభించారు. అనంతరం వెహికల్ డిపో వద్ద జరిగిన కార్యక్రమంలో వెలంపల్లి మాట్లాడుతూ పర్యావరణంపై ప్రజలకు అవగాహన పెంచడానికి ఒక్కో సంవత్సరం ఒక్కో థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే పరిరక్షణా ర్యాలీని చేపట్టామని అన్నారు. కమిషనర్ మాట్లాడుతూ సమస్త జీవవాళి మనుగడకు అవసరమైన పర్యావరణాన్ని పరిరక్షించుకుని, రాబోయే తరాలకు ఆరోగ్యమైన భవిష్యత్తును అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలను ప్రతిఒక్కరూ బాధ్యతగా పాటించాలని ఆకాంక్షించారు. ప్రతిఒక్కరూ తమ దైనందిన అలవాట్లలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. ప్లాస్టిక్ ఉత్పత్తుల వినియోగంపై నియంత్రణ, జౌళి సంచుల వాడకం, విద్యుత్ ఆదా, సోలార్ వస్తువుల వినియోగం, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం, కాలుష్య ఉద్గారాల నియంత్రణ, తక్కువ దూరాలకు సైక్లింగ్ వాడటం వంటి చర్యలతో మార్పు కోసం ప్రయత్నించాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో 53వ డివిజన్ కార్పొరేటర్ మహదేవ్ అప్పాజీ, విజయవాడ ఛాంబర్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. పి.రత్నావళి, బయాలజిస్ట్ సూర్య నాయక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ప్రతి జీవికీ జీవనాధారమైన ప్రకతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, పర్యావరణ పరిరక్షణా చర్యలలో ప్రజలంతా భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ చందవోలు మల్లేశ్వరరావు అన్నారు. పట్టణంలోని పులిచింతల కార్యాలయం నుండి పాత మునిసిపల్ కార్యాలయం వరకు పట్టణ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి వి రామారావు, వైస్ చైర్ పర్సన్ తుమ్మల ప్రభాకర్, గ్రీన్ టీం మరియు సొసైటీ వారు వన్ కె రన్ నిర్వహించారు. అనంతరం పాత మునిసిపల్ ఆఫీస్ నుండి ర్యాలీ నిర్వహించారు. **ప్రజాశక్తి-వన్‌టౌన్:** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని కెబిఎన్ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్ ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్లు వీ శేషగిరిరావు, డీ పవన్‌కుమార్, ఎన్ సాంబశివరావు, అధ్యాపకులు అలీబాషా పాల్గొన్నారు. విద్యాధరపురంలోని ఆర్టీసీ వర్కుషాపులో సోమవారం ఆర్టీసీ జోన్ ఇ.డి. గిడుగు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉద్యోగులు, కార్మికులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ ఉషారాణి, అసిస్టెంట్ వర్క్స్ మేనేజర్ శ్రీనివాస శర్మ పాల్గొన్నారు.

నాగభాస్కరరావుకు ఎన్టీఆర్ లెజండరీ అవార్డు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: మే 28న ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని జాతీయ స్థాయిలో పది రాష్ట్రాల నుండి 101 మంది ప్రముఖులకు ఎన్టీఆర్ లెజండరీ నేషనల్ అవార్డులను బహూకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఫోనెక్స్ గ్రీన్ వ్యాలీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మానికొండ నాగభాస్కరరావుకు ప్రముఖ సినీ నటుడు మాగంటి మురళీమోహన్ చేతుల మీదుగా ఎన్టీఆర్ లెజండరీ నేషనల్ అవార్డును అందుకున్నారు. అనంతరం సోమవారంనాడు మహాత్మా గాంధీ రోడ్డులోని సిద్ధార్థ మహిళా కళాశాల సమీపంలోని తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాను ఉన్నత విద్యను అభ్యసించనప్పటికీ స్వయంకషితో నేడు వంద మందికి పైగా ఉపాధి కల్పిస్తున్నానని, సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలను, క్రీడా స్ఫూర్తితో ఎంతోమంది క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఈ పురస్కారం లభించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. చిన్నతనం నుండి నటుడిగా ఎన్టీఆర్‌ను ఎంతగానో అభిమానించేవాడినని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా వాసి అయిన తాను ఎన్టీఆర్ లెజండరీ నేషనల్ అవార్డును అందుకోవడం మధురజ్ఞాపకంగా నిలిచిపోతుందని తెలిపారు. న్యాయనిర్ణేత బద్ధంగా స్క్రీనింగ్ కమిటీ నియయనిబంధనలకు లోబడి తనను ఎంపిక చేసిన ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్.టి.పి.సి)కి కతజ్ఞతలు తెలిపారు. తనకు లభించిన జ్ఞాపికను, గోల్డ్‌మెడల్‌ను పాత్రికేయుల సమావేశంలో ప్రదర్శించారు. భవిష్యత్తులో తన వ్యక్తిగతంగా, సంస్థ పరంగా సేవా కార్యక్రమాల దక్పథంతో ముందుకు సాగుతానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన సుధాకర్

ప్రజాశక్తి-విజయవాడ

నూతనంగా జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్‌గా నియమితులైన ఎ.సుధాకర్ సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావును మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు. జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎ.సుధాకర్‌ను కోరారు.

విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి-వన్‌టౌన్

విద్యార్థులు తమ సమయాన్ని వధా చేయకుండా జీవితంలో ఏదైనా సాధించే దిశగా అడుగులు వేయాలని విద్యార్థులకు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. దిల్లీరావు ఉద్బోధించారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా నగరంలోని ఎస్‌కెపివి హిందూ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న బాక్సింగ్, రెజ్లింగ్ వేసవి క్రీడా శిక్షణా శిబిరాల ముగింపు కార్యక్రమానికి సోమవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల స్థాయి రెజ్లింగ్ పోటీలను కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందూ హైస్కూల్ యాజమాన్యం చదువుతో పాటు విద్యార్థులకు క్రీడలు, ఎన్‌సిసి, సాంస్కతిక రంగాలను ప్రోత్సహించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడం ముదావహం అన్నారు. పదవ తరగతి పరీక్షల్లో 11 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారంటే ఉపాధ్యాయులు ఉత్తమ విద్య బోధన చేస్తున్నారనడంలో సందేహం లేదన్నారు. అనంతరం రెజ్లింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ పతకాలు అందజేశారు. పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలు, తల్లిదండ్రులను దుశ్శాలువాలతో ఆయన సత్కరించారు. అదే విధంగా అధిక శాతం సాధించిన ఉపాధ్యాయులు ఎస్ వెంకటేశ్వరరావు, ఎం సువర్ణ కుమార్‌లను కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో హిందూ హైస్కూల్స్ కమిటీ అధ్యక్షులు చిట్టూరి ఆనంద రామసుధాకర్, కెబిఎన్ కళాశాల కరస్పాండెంట్ తూనికుంట్ల శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాసరావు, 37, 53 డివిజన్ల కార్పొరేటర్లు మండేపూడి చటర్జీ, మహాదేవపు అప్పాజీరావు, ఉపాధ్యాయ కార్యదర్శి సిహెచ్ రాజశేఖర్, ఎన్‌సి సి అధికారి బి బ్రహ్మేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు కలెక్టర్‌ను ఘనంగా సన్మానించారు.

పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.